నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 15పేజీలు

# అమ్మా..!! నేనేం పాపం చేశాను...!?



- మాతృత్వానికి మాయని మచ్చ
- కాలువ గట్టున పసికందు

సూర్య, హుజురాబాద్ / హుజురాబాద్ రూరల్

ఏ తల్లి తొందరపడిందో.... ఏమో కానీ.... అక్రమ సంతానాన్ని వద్దనుకున్నది కావచ్చు..... నవ మాసాలు మోసిన మమకారం కూడా ఆ తల్లికి... ఆ క్షణం ఎందుకు కలగలేదో.... ఏమో.... ముక్కుపచ్చలారని ఆ పసికందును కాలువ గట్టున గుడ్డలో చుట్టి పారవేయడానికి మనసెలా ఒప్పిందో.... అందుకే... ఆ పసికందు... అమ్మా ..!! నేనేం పాపం చేశాను అని అడిగినట్టుగా అనిపిస్తుంది. దానికి జవాబు.. ఎవరు చెబుతారో..???

2లో




## సైకో పిఈటీని సస్పెండ్ చేయాలంటూ
# విద్యార్థినిల ఆందోళన

సూర్య తంగళ్లపల్లి

2లో

- పిఈటీని సస్పెండ్ చేసినట్టు తెలిపిన ప్రిన్సిపల్
- గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్





# వైద్యం వికటించి పసికందు మృతి

- డాక్టర్‌పై కత్తితో దాడి చేసిన బంధువులు
- వైద్యసేవలు బంద్‌కు పిలుపునిచ్చిన ఐఎంఎ

2లో

సూర్య పెద్దపల్లి ప్రతినిధి






## ప్రణాళికాబద్ధంగా
# గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలి

2లో

- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



# వినాయకునికి దీపోత్సవం

సూర్య తిమ్మాపూర్

2లో





# అమ్మా....!! నేనేం పాపం చేశాను...!?

**సూర్య, హుజురాబాద్ / హుజురాబాద్ రూరల్**

వివరాలలోకి వెళితే.... మాతృత్వానికి మచ్చ తెచ్చే ఓ కసాయి తల్లి ఉదతం ఇది హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులో కాకతీయ కెనాల్ పక్కన గడ్డి కుప్పలో ఒక పసికందు లభించింది. గ్రామానికి చెందిన గుండేటి బక్కారెడ్డి అనే రైతు గురువారం తన ట్రాక్టర్ ను శుభ్రం చేసుకోవడానికి కాకతీయ కెనాల్ రాంప్ వద్ద నిలిపి పనిచేసుకుంటుండగా కాల్వ పై నుండి పసికందు ఏడుపు వినిపించింది... వెంటనే ఆయన ఏడుపు వచ్చిన దిశగా వెళ్లి చూడగా గడ్డి కుప్పలో ఓ పసికందు గుడ్డలో చుట్టి పడివేసి ఉంది. వెంటనే అతడు గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు ప్రతాపరెడ్డి, పలువురు గ్రామస్తులతో కలిసి అక్కడికి వెళ్ళగా గడ్డి కుప్పలో పసికందును చూసి వారు వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందించగా హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి పసికందును వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పుట్టిన తర్వాత మగ పసికందును విసిరి వేయడం వల్ల కొంత నొప్పులు ఉన్నాయని,



ఆరోగ్యంగా బాబు ఉన్నాడని డాక్టర్ తెలిపారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ వచ్చి పసికందు ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. పసికందును కరీంనగర్ లోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో అప్పగించనున్నట్లు హుజురాబాద్ సిడిపిఓ సుగుణ తెలిపారు. కాగా పుట్టిన పసికందును పారవేయడానికి ఆ తల్లికి చేతులెలా వచ్చాయోనని మహిళలు ఆశ్చర్యపోతున్నారు.

# సైకో పిఈటి ని సస్పెండ్ చేయాలంటూ విద్యార్థినిల ఆందోళన

**సూర్య తంగళ్లపల్లి**

ఇందిరమ్మ కాలనీలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలోని విద్యార్థినిలు ఉదయం 5 గంటలకు సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిపై కూర్చొని పీఇటీ పద్మను సస్పెండ్ చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ నెలవారి పీరియడ్స్ ఉన్న సమయంలో బాత్రూంలో స్నానం చేస్తున్న సమయంలో ఆలస్యం ఎందుకు అవుతుందని డోర్ పగలగొట్టి లోనికి వచ్చి తన మొబైల్ తో వీడియో రికార్డ్ చేస్తూ కొట్టినట్టు తెలిపారు. సైకో పిఈటి విద్యార్థినిలను పెట్టే ఇబ్బందులు



భరించలేక సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ధర్నా స్థలానికి ఎస్సై డి.సుధాకర్, ఎంఈఓ దూస రఘుపతి చేరుకొని విద్యార్థినిలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు, విద్యార్థినులు పిఈటిని సస్పెండ్ చేసే వరకు ధర్నా విరమించేది లేదని తెలిపారు. ప్రిన్సిపల్ శకుంతల విద్యార్థినిలకు పిఈటి ని సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. శాంతించిన విద్యార్థినులు పాఠశాల లోనికి వెళ్లారు. ఈ సంఘటనపై సిఐ మొగిలి మాట్లాడుతూ విద్యార్థినిలు చెప్పిన అంశాలపై విచారణ జరిపి పిఈటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**సూర్య తంగళ్లపల్లి**

ఇందిరమ్మ కాలనీలోని గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. పీఈటీతో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ రోడ్డుపై విద్యార్థులు



ఆందోళన చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ రమేష్ కుమార్ చేరుకొని, విద్యార్థులతో మాట్లాడారు. వెంటనే పీఈటీని తొలగించారు. అనంతరం కలెక్టర్ విద్యాలయానికి చేరుకొని వారితో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ కు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఇక్కడ విద్యాలయం ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, సిఐ మొగిలి, ఎస్సై డి సుధాకర్, ఎంఈఓ దూస రఘుపతి, ప్రిన్సిపల్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి పసికందు మృతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలో వైద్యం వికటించి ఓ పసికందు మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పట్టణంలోని చింతలవాడకు చెందిన ఖదీర్, రేష్మ దంపతుల కుమార్తె నబియా అనారోగ్యానికి గురి కాగా మూడు రోజుల క్రితం పెద్దపల్లి సిద్దార్థ చిన్నపిల్లల ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుడు రాజేష్ తమ పాపకు మోతాదు మించి మందులు ఇవ్వడంతో గురువారం పాప పరిస్థితి విషమంగా మారడంతో కరీంనగర్ కు తరలించాలని తెలుపగా హుటాహుటిన కరీంనగర్ లోని హాస్పటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందిదని తల్లిదండ్రులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వారి కుటుంబసభ్యులు, బంధువులు పాప మృతికి డాక్టర్ రాజేశ్ కారణమని డాక్టర్ పై కత్తి తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆసుపత్రిలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేసి ఆసుపత్రి ముందు బైటాయించి ఆందోళన చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు ఆందోళన చేస్తున్న వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.



## వైద్యుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఐఎంఎ**

పాప మృతికి వైద్యుడు రాజేష్ కారణమంటూ కత్తి తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పెద్దపల్లి ఐఎంఎ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిందింతులని కఠినంగా శిక్షించేదాక తాము వైద్యసేవలు నిలిపివేస్తామని ఐ ఎం ఎ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రమాకాంత్, డాక్టర్ ప్రణీత్ తెలిపారు.

## రాష్ట్ర ఐఎంఎ ఆధ్వర్యంలో చలో పెద్దపల్లి పిలుపు

పిల్లల వైద్యుడు రాజేష్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనకు నిరసనగా నేడు రాష్ట్ర ఐఎంఎ ఆధ్వర్యంలో చలో పెద్దపల్లి పిలుపునిచినట్లు ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళీ ప్రసాద్ ప్రకటించారు. ఆపద కాలంలో ప్రాణాలు కాపాడే వైద్యులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.




# వినాయకునికి దీపోత్సవం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మ గ్రామంలో గల శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజు రాత్రి వినాయకుడికి దీపోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యవారు శ్రీకాంత శేషాచార్యులు, విశ్వక్ సేన్ ,ఉత్సవ కమిటీ సభ్యులు బోనాల వెంకటేష్, చెట్టి మల్లయ్య ,శివశంకర్, మహిళలు పాల్గొన్నారు.



## పాడి కౌశిక్ రెడ్డి పై దాడిని ఖండించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పాడి కౌశిక్ రెడ్డి పై దాడి ముఖ్యమంత్రి కనుసన్నలోనే జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఇది పూర్తిగా అప్రజా స్వామిక చర్య ఇది పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్రోహ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రౌడీ పాలన సాగుతుందన్నారు. అరికపూడి గాంధీ స్వయంగా కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరాడని, ఇవన్నీ పదవి కోసం నాటకాలు ఆడుతున్నాడు. దేశ చరిత్రలో PAC చైర్మన్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలి.. కాని ఈ అనవాయితీ తుంగలో తొక్కి ఒక కొత్త నీతి మాలిన రాజకీయానికి తెరలేపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఈ %ూాజ% చైర్మన్ పదవిని ప్రతిపక్షాని కేటాయించారని గుర్తుచేశారు.

# ప్రణాళికాబద్ధంగా గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకావాలని అన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ నిమజ్జనాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ్ కమిటీ సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందు కు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో సెప్టెంబర్ 16న వినాయక నిమజ్జనం జరుగుతుందని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ చెరువు, గోదావరిఖని బ్రిడ్జి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే నేపథ్యంలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గణేష్ నిమజ్జనానికి మంచినీరు , విద్యుత్ , పారిశు ధ్యం , మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలని అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో వుండాలని అన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్ ఫారంలు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్త కింద అందుబాటులో ఉంచాలని , వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో. హనుమా నాయక్, ఏసీపీలు , రమేష్ , జి. కృష్ణ,జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్నబిజెపి శ్రేణులు

## - తెలంగాణ చౌక్లో బిజెపి శ్రేణుల భారీ ఆందోళన
## - రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశాల్లో పర్యటిస్తూ దేశాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడంపై, రిజర్వేషన్ల రద్దు పై మాట్లాడిన తీరుపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. ఈ మేరకు గురువారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో బిజెపి జిల్లా శాఖ భారీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజకీయ పరిణితి పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమెరికాలో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు వింటుంటే అయన భారతీయుడేనా..? అన్న అనుమానం కలుగుతోందన్నారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రతి సమయంలో భారత్ ను చులకన చేస్తూ అనేక పిచ్చికూతలు కూసారని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యం లేని దేశం భారత్ భారత్ కంటే పాకిస్తాన్ ,బంగ్లాదేశ్ నయం, అసలు భారత్



దేశమా,భారత్లో మైనారిటీలకు రక్షణ లేదు. నాకు అసలు భారత్ లో ఉండాలని లేదు ,ఎన్నికల వ్యవస్థ పైన నమ్మకం లేదనే వ్యాఖ్యలు చేస్తున్న రాహుల్ గాంధీ మెచ్యూరిటీ లేకుండా మాట్లాడుతున్నారా? లేక దేశంపై పనిగట్టుకుని విషం కక్కుతున్నారా అనే విషయాన్ని ప్రజలంతా గ్రహించాలన్నారు. రాహుల్ గాంధీ దేశభక్తి పై విదేశీ మీడియాలో కథనాలు వస్తున్నాయని, ఆయన భారతీయుడా లేక పాకిస్తానీయుడా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తు కథనాలు రాస్తున్నాయన్నారు. విదేశాల్లో దేశ ప్రతిష్టను దిగజార్చేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను ఆత్మ పరిశీలన చేసుకో కోవాలన్నారు. ఈ దేశంలో స్వేచ్ఛ లేకపోతే తెలంగాణ, కర్ణాటక ఇతర ప్రాంతాల్లో కాంగ్రెస్ ఎలా గెలిచిందన్నారు. లోకసభలో ప్రతి పక్ష హొదాలో ఉన్న రాహుల్ కు ఏం మాట్లాడాలో ఎంత హుందాగా మాట్లాడాలో తెలుసుకోవాలన్నారు. అలాగే స్వార్థ రాజకీయాల కోసం రాహుల్ గాంధీ మత, రిజర్వేషన్ల రద్దు అంశంతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. లోగడ ఎన్నికల సందర్భంగా రిజర్వేషన్ల రద్దు అంశంతో ప్రజలను రెచ్చగొట్టి బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేశామన్నారు. దేశ ప్రతిష్టతను దెబ్బ తీసేలా ఎవరు మాట్లాడినా ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కళ్లెం వాసుదేవ రెడ్డి ,సీనియర్ నాయకులు వాసాల రమేష్, కార్పొరేటర్లు కోలగాని శ్రీనివాస్ ,బండ రమణారెడ్డి ,పెద్దపెల్లి జితేందర్, కాసర్ల ఆనంద్ ,గుజ్జేటి శివ ,ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, లక్ష్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ దండు కొమురయ్య , బొంతలకళ్యాణ్ చంద్ర , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , వాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తూటిలో తప్పిన పెను ప్రమాదం

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని అంబాల పూర్ రహదారి పక్కన ఓ ఆటో గురువారం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలంలోకి దూసుకు వెళ్ళింది కరీంనగర్ నుంచి ఇప్పలపల్లికి ఆటో ఇద్దరు ప్రయాణికులు వస్తుండగా అంబాల్ పూర్ గ్రామం శివారులో మూలమలుపు వద్ద హఠాత్తు ఎదురుగా స్కూల్ బస్సు రావడంతో భయపడ్డా ఆటో డ్రైవర్ కి ఏం చేయాలో తోసక పొలంలోకి వెళ్లాడు. పెను ప్రమాదం తప్పి సురక్షితంగా ఆటో డ్రైవర్ బయటపడ్డారు.

# నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**సూర్య కొత్తపల్లి**

గణేశుడి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) అన్నారు. గురువారం మానకొండూర్, చింతకుంట, కొత్తపల్లి చెరువులను పరిశీలించారు. నిమజ్జనంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాలలను సందర్శించి
# పట్టభద్రుల మద్దతు కోరిన "అల్ఫోర్స్"నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన ఎస్ఆర్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తాను విద్యను అభ్యసించడం పూర్వజన్మసుకృతం అని ప్రముఖ విద్యా వేత్త, "అల్ఫోర్స్" విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు విచ్చేసి సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్న సందర్భంగా ప్రభుత్వ లెక్చరర్లను కలిసి వారి మద్దతును కోరుతున్నానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన మంజూరి గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

## - 17వ తేదీ నుంచి జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
## - టీఎన్జీవో సంఘం నేతలతో ఆత్మీయ సమ్మేళనం
## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులంతా కంకణ బద్ధులై ఉన్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ లోని తన ఇంటికి టీఎన్జీవోల సంఘం రాష్ట్ర నేతలతో పాటు జిల్లా నాయకులు, ప్రతినిధులను బ్రేక్ ఫాస్ట్ కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారితో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడారు. ఉద్యోగుల సహకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు చిత్తశుద్ధితో విజయవంతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్



జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్తో పాటు టీఎన్జీవో సంఘం నాయకులను వెలిచాల రాజేందర్ రావు సన్మానించారు. మారం జగదీశ్వర్, ఉద్యోగ సంఘాల నేతలు కరీంనగర్ మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు వెలిచాల జగపతి రావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. టీఎన్జీవో సంఘం నాయకులు పలు సమస్యలను వెలిచాల రాజేందర్ రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను ముందుండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. తాను స్థానికంగా కరీంనగర్లోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తన తండ్రి జగపతిరావు గారితో ఉద్యోగులకు ఉన్న అనుబంధాన్ని ఆత్మీయంగా పంచుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ఉద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటానని వెలిచాల రాజేంద ర్ రావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి, టిజిఓ నాయకులు కాళీ చరణ్, మామిడి రమేష్ అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మేందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్ జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, భీమ్రావు రాజేశ్వరరావు, మల్కా రాజేశ్వరరావు, గాలి సత్యనారాయణ, శంకర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ప్రారంభం

**సూర్య కొత్తపల్లి**



చామనపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ను కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గం ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్ ప్రారంభించినారు. మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి గ్రామ నాయకులు బుర్ర గంగయ్య గౌడ్ గర్వాంద రాజయ్య గౌడ్ జెగ్గని కనుకయ్య దికొండ శంకరయ్య మాజీ ఉపసర్పంచ్ దావునిర్మాల మహిపాల్ రెడ్డి వార్డు సభ్యులు పెరుమండ్ల శ్రీనివాస్ తాల్లపల్లి ఎల్లగౌడ్ గుర్రం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్ను సందర్శించిన ఆర్ బి ఎస్ కే టీం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీ పాఠశాలను గురువారం ఆర్ బి ఎస్ కే హుజురాబాద్ టీం బి సందర్శించినైనది. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఫోర్ డీ స్క్రీనింగ్ తో పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.కంటిచూపు సమస్యలు ఉన్న పిల్లలకు తగు వైద్యం అందిస్తామని కంటి అద్దాలు అవసరమైన వారికి త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలోని సుమారు 95 మంది పిల్లలకు ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సరిత డాక్టర్ అక్షయ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలంధర్ ఫార్మసిస్ట్ రమ ఏఎన్ఎం సుధ కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ బి ఎస్ కే బృందం పాఠశాలను సందర్శించి కంటి పరీక్షల నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కన్నుమూత
# కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కన్నారు.సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలాన్ని అలవర్చుకొని విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించాడని, సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషించి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడని నిత్యం కార్మికులు, కర్షకులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాడని,ప్రజల కోసమే తన జీవితాన్ని ధారపోశాడని,రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో సభలో ఎప్పుడూ ప్రజల కోసమే తన గళం విప్పేవాడని,సీపీఎం పార్టీలో అంచలంచలుగా ఎదిగి జాతీయస్థాయి ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారని అనునిత్యం దేశంలో వామపక్షాలు బలోపేతం కావడం కోసం కృషి చేశాడని,వామపక్ష ఐక్య వేదికల్లో తన ప్రసంగం సుస్పష్టంగా ఉండేదని,ఎప్పటికైనా ఎర్రజెండాల ప్రభుత్వం ఏర్పడుతుందని భావించే వారని అలాంటి గొప్ప వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందడం విచారకరమని ఆయన మరణం పట్ల సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు వెంకటస్వామి తెలిపారు.

**CHANGE OF NAME**

I ELKATURI SATHYANATRAYANA S/O BHASKAR H.NO. 1-30/1, VILLAGE GULLAKOTA,ENDAPALLI (VELGATOOR) MANDAL, &JAGTIAL DISTRICT,HAVE CHANGED MY NAME AS ELKATURI HARI KRISHNA S/O BHASKAR

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# క్రీడల కోఆర్డినేటర్‌ను నియమించిన తర్వాతే పోటీలు నిర్వహించాలి

## - ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధి లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభం కావలసిన సింగరేణి స్థాయి క్రీడలు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ నియామకం తర్వాతనే చేపట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇక్కడి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక స్టేడియంలో క్రీడాకారులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి తో కలిసి ఆరెల్లి పోశం పాల్గొని మాట్లాడారు. సింగరేణి అధికారులు ఇక్కడ జరిగే ఆటల పోటీలను స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌ను నియమించకుండా ఏక పక్షంగా క్రీడలు నిర్వహించాలని



చూడడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగా స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌ను నియమించిన తరువాతే పోటీలు నిర్వహించాలని గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న తాము కోరినప్పటికీ యాజమాన్యం పెడచెవిన పెట్టడాన్ని ఆయన తీవ్రంగా గర్హించారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్వంత నిర్ణయాలను పక్కనపెట్టి కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ననుసరించి రామగుండం ఏరియాలో కోల్ ఇండియాలో పాల్గొన్న క్రీడా కారున్ని కో ఆర్డినేటర్‌గా నియమించి, అతని ఆధ్వర్యంలో ఆయా విభాగాల క్రీడలకు సంబంధించిన కేప్టెన్ లను నియమించి ఆటల పోటీలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రాక్టీస్ కోసం డ్యూటీ లో రిలీవ్ సౌకర్యం కల్పించాలని, క్రీడా సామాగ్రి ని అందించాలని పోశం సూచించారు. లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, సిద్ద మల్ల రాజు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, నాయిని శంకర్, తో పాటు ఆయా గనుల పిట్ కార్యదర్శులు రామస్వామి , వెంకన్న, ప్రభుదాస్, సంపత్, వెంకట స్వామి, బలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయునికి దేహశుద్ధి

**- సెలవు పెట్టి తప్పించుకున్న మరో ఉపాధ్యాయుడు**

**- ఆగ్రహించిన గ్రామస్తులు, తల్లిదండ్రులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

విద్యార్థినిలను కన్న కూతురుల చూసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు దారితప్పి విద్యార్థుల పట్ల కామదృష్టితో చూసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు దేహశుద్ధి చేసిన సంఘటన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయు లు గత కొద్ది రోజులుగా విద్యార్థినుల ప్రైవేట్ పార్ట్స్ పై తాకడం, నొక్కడం వంటి చర్యలకు పాల్పడడంతో ఆ విద్యార్థునిలు తల్లిదండ్రులకు చెప్పడంతో గురువారం పాఠశాలకు వెళ్లి ఓ ఉపాధ్యాయుడు ని గదిలోకి లాకెళ్లి దేహశుద్ధి చేసి హెచ్చరించి వదిలిపెట్టారు. మరో ఉపాధ్యాయుడు విధులకు సెలవు పెట్టడంతో గ్రామస్తుల దాడి నుండి తప్పించుకోగలిగాడు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుని వివరణ కోరగా ఉన్నతాధికారులకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా విద్యార్థినిల తల్లిదండ్రులలో ఆందోళనకు గురిచేసింది. విద్యార్థినిల పట్ల కూతురు భావంతో చూడాల్సిన ఉపాధ్యాయులే కీచకులుగా ప్రవర్తించడంతో సదరు ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితమే ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా మందలించినట్లు సమాచారం.

# డీజే యజమానుల ముందస్తు బైండోవర్

**- ముత్తారం ఎస్సై నరేష్**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని డీజే సౌండ్స్ యజమానులను ముందస్తు బైండోవర్ చేసిన ముత్తారం ఎస్సై నరేష్. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిషేధిత డిజె సౌండ్ సిస్టం లను వాడకూడదని ముందస్తుగా డీజే యజమానులను బైండోవర్ చేయడం జరిగిందని ముత్తారం ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం రోజున  పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిని తాహశిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. గణేష్ నవరాత్రి చివరి రోజు శోభాయాత్ర సందర్భంగా నిషేధిత డిజె సౌండ్స్ తో ఊరేగింపు చేయరాదని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ నృత్యాలతో భజన ఆటపాటలతో శోభాయాత్రకు బయలుదేరాలని భక్తులను కోరారు. ఎక్కడైనా డీజే సౌండ్ బాక్స్ లతో శోభయాత్ర సందర్భంగా నృత్యాలు చేసినట్టు కనబడితే డీజే ను అదుపులోకి తీసుకొని అట్టి యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసేంత వరకు ప్రతి ఒక్క గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ వారి సూచనలు పాటించాలని లేని యెడల శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు

# పెగడపల్లి విద్యార్థి ఎంపిక

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి సిహెచ్ వరు ణ్ కుమార్ ఈనెల 1న జరిగిన జిల్లా స్థాయి జూనియర్ ఇంటర్ బేస్ బాల్ సెలక్షన్స్ లో  ప్రతిభ కనపరచి పెద్దపెల్లి జిల్లా జట్టుకు ఎంపికై ఈనెల 14 నుండి 16 వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ ఇంట ర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కోటేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన వరుణ్ కుమార్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ బి కుమార స్వామి, ఉపాధ్యాయ బృందము, తోటి విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ముత్తారం మండలానికి 108 అంబులెన్సును కేటాయించండి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలానికి ప్రత్యేకంగా (108) అంబులేన్సును కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజే సిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు రాలు గోవిందుల పద్మ. మారు మూల ప్రాంత గ్రామాలు కలిగిన ముత్తారం మండలానికి వైద్య సేవల కోసం ఉచిత అంబులెన్స్ ను మండల కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, గ్రామాల ప్రజలకు అత్యవసరంగా అంబులెన్సుకై 108 కు కాల్ చేస్తే మంథని నుండి అంబులెన్స్ వచ్చేసరికి ఆలస్యమై ఇబ్బంది పడుతున్నారని, కొన్ని సందర్భాలలో ప్రాణాలు పోతున్నాయని అన్నారు. మండల కేంద్రంలో అంబులెన్స్ సదుపాయం ఉంటే అత్యవసర సేవలకై పెద్దాసుపత్రికి తరలిం చి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. వీరి వెంట దుండె రాజేందర్, గోవిందుల ఆనంద్ ఉన్నారు.

# మహాత్మా గాంధీ నగర్‌లో అన్నదాన కార్యక్రమం

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



ఈరోజు 8 ఇంక్లైన్ కాలనీలో మహాత్మా గాంధీ నగర్‌లో పెద్ద ఎత్తున అన్నదాన కారకర్మం నిర్వహించారు మహాత్మా గాంధీ నగర్ గణనాథుని వద్ద రంగ రంగ వైభవ్ అంగ పూజలు నిర్వహించి నవరాత్రి చేసినట్టు పటన అద్యక్షులు గూడేటి రాజేష్ తెలిపారు ఈ కారకర్మం లో ధేవన పల్లి చక్రపాణి రాజి రెడ్డి తదితర్లు పలుగొన్నారు.

## మండలంలో విస్తృత పర్యటన చేసిన

# జిల్లా పాలనాధికారి

**సూర్య ఓదెల**



మండల కేంద్రం ఓదెల, కనగర్తి, మడక గ్రామాలలో గురువారం జిల్లా  పాలనాధికారి  కోయ శ్రీ హర్ష విస్తృత పర్యటన చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెటర్నరీ హాస్పిటల్, పల్లె దావఖాన, స్థానిక అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేశారు.  ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించిన ఆయన మౌలిక వసతులు వినియోగించుకుంటూ విద్య ప్రమాణాలు మెరుగుపరచాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలైనా చదవడం, రాయడం, గణితం వంటివి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ల్యాబ్ అవసరమైన అదనపు సౌకర్యాలు వెంటనే కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ  పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాలు అందజేయాలని ఆయన అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని, తహసిల్దార్  కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు.  పర్యటనలో ఆయన వెంట అసిస్టెంట్ డిఇఓ సంధ్యారాణి ,ఎమ్మార్వో యాకన్న , ఎంపీడీవో తిరుపతి ,  డిప్యూటీ తాసిల్దార్ అనిల్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జగదీష్ , అగ్రికల్చర్ ఆఫీసర్ భాస్కర్, ఏపీఎం లతా మంగేశ్వరి,సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి(గెస్ట్) అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య మంథని**

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను మ్యాథ్స్, ఫిజిక్స్, బోటనీ మరియు జువాలజీ సబ్జెక్టలను బోధించుటకు అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జై కిషన్ ఓజ ఒక ప్రకటనలో తెలియజేశారు. పీజీలో సంబంధిత సబ్జెక్టులో ఓసి, బీసీ అభ్యర్థులు 55%, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50% మార్కుల తో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పీహెచ్.డీ, నెట్ మరియు సెట్ అర్హతలు కలిగిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు బయోడేటా ,తగిన విద్యా అర్హతలతో ఈ నెల 16వ తేదీ సాయంత్రం 4 :30 నిమిషాల వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో తేదీ 18 -9 - 2024 న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లికి ఉదయం 10:00 కు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

## రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌ను

# మర్యాదపూర్వకంగా కలిసిన యూసుఫ్

**సూర్య కమాన్‌పూర్**



తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుదుర్ పాషాను పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ కు చెందిన మంథని యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మమ్మద్ యూసుఫ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుదూర్ పాషా పెద్దపల్లి జిల్లాకు రాగా మహమ్మద్ యూసఫ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలతో సన్మానించి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ డైరెక్టర్లను త్వరగా నియమించి హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం పరంగా సబ్సిడీ ఇప్పించాలని యూసుఫ్ చైర్మన్ కుదురు పాషా ను ఈ సందర్భంగా కోరారు.

# గణపతి ఆశీస్సులతో అందరూ బాగుండాలి

**సూర్య - సుల్తానాబాద్**

మహా గణపతి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ బాగుండాలని సీనియర్ టాక్స్ కన్సల్టెంట్ వెంగళదాస్ శ్రీధర్ అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్ గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన శ్రీధర్ అనంతరం వినాయకుని మండపం వద్ద ఆయన తల్లిదండ్రులు స్వర్గీయ వెంగలదాస్ రాజేశ్వరి-కనకయ్యల జ్ఞాపకార్థం భక్తులకు  అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో మేర్గు యాదగిరి, సామల రాజేంద్రప్రసాద్ , కామని వెంకన్న, మేడి శ్రీధర్, సముద్రాల విష్ణు, కట్ల సంపత్, సిరిపురం రమేష్, కామని శ్రీకాంత్, చిలగాని సందీప్, శ్రీనివాస్, ఆదర్శ్ యూత్  క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్
## - జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సీపీఐ నేతలు

**సూర్య కరీంనగర్ టౌన్**




ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల తీవ్రమైన వరదలు రావడంతో పంటలు నష్టం జరిగినందున రైతులను ఆదుకోవాలని,వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గురువారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెంకటస్వామి తెలిపారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసి తీవ్రమైన పంటల నష్టం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా అనేక చెరువులు,కుంటలు నిండి కొన్ని చోట్ల చెరువులకు,కుంటలకు గండ్లు పడ్డాయని. తారు రోడ్లు,మట్టి రోడ్లు తెగిపోయాయని, రోడ్లన్నీ తెగిపోవడం మూలంగా అనేక గ్రామాలకు రాక, పోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,గ్రామాల్లో,పట్టణాల్లో వరదలు ఇండ్లల్లకు చేరి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించిందని, ఇండ్లు,రేకుల షెడ్లు కూలిపోయినవని,వేలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగినవని,ఎన్నో వ్యాయ, ప్రయాసలకు ఓర్చి అప్పులు తెచ్చుకొని పంటలు వేస్తే భారీ వర్షాల మూలంగా వరి, మొక్కజొన్న, పత్తి,మిర్చి ఇతర పంటలన్నీ దెబ్బ తిని రైతులకు అపారమైన నష్టం జరిగిందని, రాష్ట్రంలో,జిల్లాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం తక్షణమే రాష్ట్రంలో పర్యటించి, వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి 6000 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వెంకటస్వామి డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వ,గౌడిషెల తిరుపతి గౌడ్,బోయిని తిరుపతి, బీర్ల పద్మ,బామాండ్లపెల్లి యుగంధర్,మచ్చ రమేష్,బోనగిరి మహేందర్, న్యాలపట్ల రాజు, లంకదాసరి కళ్యాణ్, నాయకులు చెంచల మురళీ,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి,కాశెట్టి లక్ష్మణ్, మామిడి పెల్లి హేమంత్ కుమార్,బొడ్డు రాజు, గరిగే రాములు,శారద,నల్లగొండ శ్రీనివాస్,గాండ్ల రమేష్, ఎగుర్ల మల్లేశం,జక్కుల ఆగయ్య,సి. హెచ్ సాయిలు,నన్నవేని కొమురయ్య,బాగోతం వీరయ్య, ఒర్సు కొమురయ్య,కెంసారం శ్రీనివాస్, కడారి బీరయ్య , ఎం.శంకరయ్య పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**- మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నాగరాజు**

**సూర్య - కథలాపూర్**



భారాస నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని గురు వారం మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్‌లు హితవు పలికారు. మండలంలోని భూషన్ రావు పేట గ్రామానికి చెందిన సాగర్ రెడ్డి తన వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే దాన్ని బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం తగదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. సాగర్ రెడ్డి తన వ్యవసాయ భూమి గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల పట్టా కావడంలేదని, భూమిని తన పేరు మీద పట్టా చేయాలని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ గత ఐదు సంవత్సరాలుగా చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనీసం పట్టించుకున్న నాధుడే కరువయ్యారని , దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్లేనని అన్నారు.సాగర్ రెడ్డి తన ఐదు సంవత్సరాల నుండి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగి అలిసిపోయి ఆత్మహత్యాయత్నానికి యత్నిస్తే దాన్ని కొందరు కావాలని రాజకీయం చేయడం తగదని హెచ్చరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వాకిటి రాజారెడ్డి ,పిడుగు జలపతి రెడ్డి ,గడ్డం చిన్నారెడ్డి ,పుటుకపు తిరుపతి రెడ్డి ,ఆకుల రాజేందర్ తదితరులు ఉన్నారు.

## శిక్షణ పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి.లో 48 రోజుల శిక్షణ పూర్తయిన డిపెండెంట్లకు గురువారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీకొప్పుల వెంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్త ర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గ ర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముందుందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వర రావు, ఎస్వోటు జి.ఎం బి.సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం,ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, జూనియర్ అసిస్టెంట్ క్రాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య- కోరుట్ల రూరల్**



మండలంలోనిసంగెం,నాగులపేట, గుమ్లాపూర్, మోహన్ రావుపేట, చిన్న మెట్ పల్లి, పైడిమడుగు, అయిల పూర్, గ్రామాల్లో తొమ్మిది లక్షల ఒకవేయ్యి నలపై నాలుగు రూపాయల విలువగల. తొమ్మిది కల్యాణ లక్ష్మి చెక్కులను. లబ్ధిదారుల మోసాలకు వెళ్లి అర్హులకు పంపిణీ. చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల. సంజయ్. అనంతరం. ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల కష్టాలపై దృష్టి సారించిన కేసీఆర్ పేదింటి వివాహాలకు .కళ్యాణ లక్ష్మి ప్రారంభించారని. పేదలు ఎవరైనా ఇంట్లో వారి కుమార్తెల వివాహాలకు .కళ్యాణ లక్ష్మి వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ ,కోరారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ , రైతు సమన్వయ మాజీ జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్రావు , మాజీ ఎంపీపీ తోట నారాయణ , కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి , పిడుగు సందయ్య ,ఇప్ప రాజేందర్, గడికొప్పుల గోపాల్ , తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో తప్పిపోయిన బాలిక

**- బ్లూ కోల్ట్ పోలీసులను అభినందించిన ప్రజలు, అధికారులు**

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారంరాత్రి శ్రీజ అనే బాలిక తప్పిపోగ అక్కడ ఉన్న వారు బ్లూ కోల్ట్ సిబ్బంది అయిన కానిస్టేబుల్ జీవన్ ,హోమ్ గార్డ్ అజాయ్ కి సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకొని శ్రీజను ఇల్లంతకుంట మండల కేద్రంలో బైక్ పై వాడ,వాడ తిరుగుతూ బస్టాండ్ దగ్గర రాజస్థాన్ స్వీట్ హౌస్ వెనుకాల ఉంటున్న శ్రీజ తల్లిదండ్రులు అయిన వసంత,చిరంజీవి లకు సురక్షితంగా అప్పజెప్పారు.బ్లూ కోల్ట్ సిబ్బంది జీవన్, అజయ్ లను గ్రామ ప్రజలు,ఎస్పీ అఖిల్ మహాజన్, డిఎస్పీ,రూరల్ సి ఐ. మొగిలి, ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్లు అభినందించారు.

## గణేష్ నిమజ్జనానికి క్రేన్ కొరకు దరఖాస్తు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ మండలం గుండారం గ్రామంలో గల రిజర్వాయర్‌లో ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జనానికి సింగరేణి ద్వారా క్రేన్ ను ఇప్పించాలని సింగరేణి ఆర్జి–3 ఎస్ఓటు జిఎం రఘుపతికి మరియు ఎస్టేట్ అధికారి ఐలయ్యలకు వినతి పత్రం అందజేశారు. దీనికిగాను ఇన్చార్జి ఆర్ జి త్రీ జి ఎం, ఓసిపి-1 పిఓ రాధాకృష్ణ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం గుండారం రిజర్వాయర్‌లో సుమారు 100 గణేశులను వేయడం జరుగుతుందని గ్రామస్తులు తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ కారోబార్ రాచకొండ భీమరాజు అధికారులకు తెలిపారు. క్రేన్ ఇవ్వడానికి సింగరేణి అధికారులు ఒప్పుకోవడంతో ఆర్ జి త్రీ జి యం సుధాకర్ రావు కు, ఓసిపి వన్ పిఓ రాధాకృష్ణకు, ఎస్ఓటు జిఎం రఘుపతి కి, ఎస్టేట్ అధికారి ఐలయ్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన డిఐఈఓ

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశపట్నం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి సందర్శించారు. విద్యార్థుల ఎగ్జామ్ పట్ల విద్యా ర్థుల హాజర్ శాతంపై ఆరా తీశారు ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాఠశాల లో త్రాగునీరు, భోజన వసతులు, విద్య, ల్యాబ్ లను పరిశీలించారు, బాలి కలకు భోజన నాణ్యతగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

## హుజురాబాద్‌లో పోలీసుల బందోబస్తు

**సూర్య, హుజురాబాద్**



హైదరాబాదులో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి జరిగిన నేపథ్యంలో గురువారం హుజూరాబాద్ పట్టణంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. గురువారం రాజధానిలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న తరుణంలో హుజురాబాద్ పట్టణంలో ముందు జాగ్రత్త చర్యలు భాగంగా పోలీసులు బస్టాండ్ కాంగ్రెస్ కార్యాలయం ఎమ్మెల్యే ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి బందోబస్తు చర్యలను పర్యవేక్షించారు.

## వృద్ధుని ఆత్మహత్య

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రామకృష్ణ పూర్ గ్రామానికి చెందిన బొబ్బల మోహన్ రెడ్డి (82) అను అతడు తన ఇంటిలో గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య 9 నెలల క్రితం చనిపోయింది. అప్పటి నుండి ఒంటరితనం భరించలేక నేను కూడా చనిపోతే బాగుండునని, ఎవరికి భారం కాకూడదని జీవితం పై విరక్తి చెంది తన ఇంటిలోనే ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుని మూడవ కుమారుడు అశోక్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## కోతుల దాడిలో పత్తి పంట ధ్వంసం

**సూర్య కోనరావుపేట**

కోతుల దాడిలో పత్తి పంట ధ్వంసమై రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో పోగుల రాజుకు చెందిన రెండెకరాలు, రావులపల్లి మహిపాల్ రెడ్డి ఎకరం పత్తి పంటను ధ్వంసం చేశాయి. కోతుల మంద పత్తి చేనులో పత్తి కాయలను తెంపి చెట్లను విరిచేశాయి. దీంతో రైతులు లక్షలు ఖర్చుచేసి సాగు చేసిన తమపంట కోతుల దాడిలో ధ్వంసం అవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని భాదిత రైతులు కోరుతున్నారు.

## విష జ్వరాలపై అవగాహన

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో పద్మపాని సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు విష జ్వరాలపై అవగాహన కలిగించారు. వర్షాకాలంలో ప్రబలే అంటూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే దోమల ద్వారా వ్యాప్తి చెబితే రోగాలను అరికట్టవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పురాణి పేటలో రజకులకు ఇతర చేతి వృత్తుల వారికి గురువారం అవగాహన సదస్సు నిర్వ హించారు. హైదరాబాద్ నుండి అడి షినల్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ, ధశరథ్ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎల్ సాయిబాబా, రజక సంఘం నాయకులు పెద్దింటి రాజు, శ్రీనివాసు, దేవరాజు, పాల్గొన్నారు.

# ఈ నెల 14 నుంచి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు

**- జిల్లాలోని గర్భిణులు, బాలింతలు, పిల్లలు, బాలికలకు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం**

**- షెడ్యూల్ ప్రకటించిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని 587 అంగన్వాడి కేంద్రాల గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలకు ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కార్యాచరణ సిద్ధమైంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, డీఆర్డీఓ, పంచాయతీరాజ్, విద్యాశాఖ సంయుక్తంగా ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఎనీమియా లోపంతో జిల్లాలో గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలు ఉండకూడదనే సదుద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారణ పరీక్షలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈనెల 14 నుండి పరీక్షల నిర్వహణకు షెడ్యూల్ను సంక్షేమ అధికారి లక్ష్మీరాజం విడుదల చేశారు.



**- ఐదు రోజులు, 587 కేంద్రాలు**

ఈ నెల 14, 17, 18, 19, 20 తేదీల్లో జిల్లాలోని సిరిసిల్ల, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండలాల్లో ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేయనున్నారు. సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 34, 267 మంది ఉన్నారు. వేములవాడ ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 20,009 మంది ఉన్నారని అధికారులు తెలిపారు.

**- ఏఎన్ఎంలు, ఆశాల ఆధ్వర్యంలో**

గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలకు ఆయా అంగన్వాడి కేంద్రాల వద్ద ఏఎన్ఎంలు, ఆశాల ఆధ్వర్యంలో ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేయాలని, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించాలని, శిబిరాల సమాచారం విద్యా శాఖ సీఆర్పీలు లబ్ధిదారులకు చేరవేయాలని జిల్లా సంక్షేమ అధికారి సూచించారు.

## వినాయక నిమర్జన ఏర్పాట్ల పరిశీలన

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 17న సిరిసిల్లలో వినాయక నిమర్జనం జరుగుతుండగా మానేరు వాగులో ఏర్పాట్లను మున్సిపల్ చైర్ప ర్సన్ జిందం కళా చక్రపాణి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి,డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి రాబోయే వినాయక నిమజ్జనం పండగ సందర్భంగా స్థానిక మానేరు నది తీరాన పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా భగవంతుడు విగ్నేశ్వరుడి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించుకునే గొప్ప చరితాత్మక పండగ వినాయక చవితి ఈ పండగ సందర్భంగా వినాయక చవితి నుండి వినాయక నిమజ్జనం వరకు ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ఆరాధించి వినాయక నిమజ్జనం రోజు అంతే భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేరుస్తారు.అందులో భాగంగానే ఈనెల 17 మంగళవారం రోజున సిరిసిల్ల పట్టణంలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన పండగ ఏర్పాట్లలో భాగంగా సిరిసిల్ల మానేరు నది తీరంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం కోసం వినాయక నిమర్జనం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా లైటింగ్,మంచినీటి సౌకర్యం మొదలగు వసతులను ఏర్పాట్లు చేయడం కోసం పురపాలక సంఘం ఆధ్వర్యంలో 15 లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు.ఏర్పాట్లను పరిశీలించిన వారిలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, సిఐ కృష్ణ,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ,డిఈ ప్రసాద్,ఏఈ నరసింహ స్వామి ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ముందు

## విద్యార్థి సంఘాల ఆందోళన

**సూర్య తంగళ్లపల్లి**

ఇందిరమ్మ కాలనీలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ముందు బిఆర్ఎస్వి,ఏబీవీపీ,ఎస్ఎఫ్ఐ,జై భీమ్ ఆర్మీ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థినిలను ఇబ్బందులకు గురిచేసిన పిఈటి పై కేసు నమోదు చేసి, ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్, ప్రభుత్వ హాస్టల్ల ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ రంజిత్ కుమార్ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని అనంతపల్లి ,నరసింహపల్లి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ఐసిడిఎస్ నిర్మల హాజరై మాట్లా డుతూ ప్రీస్కూల్ పిల్లలకు చిత్రపటాల ఆధారంగా కథను ఏ విధంగా చెప్తారు వివరించడం జరిగినది.అంగన్వాడి కేంద్రాలు కేవలం పోషకాహారం మాత్రమే ఇచ్చే కేంద్రాలు కాదని ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమా లు కూడా సిలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవ గాహన కల్పించడం జరిగినది.ఈ అవగాహన ద్వారా పిల్లలలో స్వీయ నియంత్రణ భాషాభివృద్ధి జరుగుతుంది.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నుండి ఆరుసంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపాలని తలను ప్రోత్స హించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల ఏఎన్ఎం ఆశ, అంగన్వాడి టీచర్లు భారతి, అంజలి తల్లులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో డా. నరేందర్ రెడ్డినే గెలిపించుకుందాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



త్వరలో జరగబోయే కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ ఉట్కూరి నరేందర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం వ్యవస్థాపకులు మాసం రత్నాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టపరిచాడానికి మహోన్నత విద్య కుసుమం, ప్రముఖ విద్యావేత్త రాబోయే కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీలో నిలిచిన డాక్టర్ ఉట్కూరి నరేందర్ రెడ్డి విజయం కోసం గురువారం సిరిసిల్లలో తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.సిరిసిల్లలోని పాఠశాలలు, కళాశాలల్ని సందర్శించి ఓటర్ నమోదు చేయించారు.ఈరోజు శ్రీ చైతన్య పాఠశాలలో ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు.పట్టభద్రుల సమస్యల పరిష్కారం ఒక్క నరేందర్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అందుకే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మాసం రత్నాకర్ పిలుపునిచ్చారు.

## స్మశాన వాటిక స్థలం కోసం తాహసిల్దార్‌కు వినతి పత్రం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో స్మశాన వాటికకు స్థలం కోసం గ్రామ ఎస్సీ, బీసీ కాలనికి చెందిన ప్రజలకు స్మశాన వాటిక లేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్థలం లేక రోడ్డు ప్రక్కకు శవాలు దహనం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మా ఇబ్బందులను గుర్తించి స్మశాన వాటిక కోసం స్థలాన్ని కేటాయించాలని గురువారం తహసిల్దార్ పుష్పలతకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమములో గ్రామస్తులు,నాయకులు ఉన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా అనుమతులు మంజూరు చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నియమ, నిబంధనలకు అనుగుణం గా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని రాజన్న సిరి సిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటిదాకా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అనుమతి కోసం ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఏ ఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి వివిధ రకాల 45 పరిశ్రమలకు అనుమతి ఇచ్చామని పరిశ్రమల శాఖ జీఎం గణేష్ రాం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. టీ ప్రైడ్ కింద సబ్సిడీ రుణాలు మంజూరుకు ఎస్సీలు 36, ఎస్టీలు 17, దివ్యాంగులు 2 ఎంపిక కాగా, వారికి ఈ నెల 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అర్హత పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీమ్ పై సమీక్షించారు. శ్రీనివాస్ సమావేశంలో ఇండస్ట్రీస్ ఏడీ భారతి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం మల్లికార్జున్, డీటీఓ లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, డీటీసీపీఓ అన్సార్, లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డీటీడీఓ జనార్ధన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలపూర్ యువకుడికి డాక్టరేట్

**సూర్య సిరిసిల్ల టౌన్**



వేణుగోపాలపూర్ గ్రామనికి చెందిన రమేష్ పొన్నాల డాక్టరేట్ సాధించారు. సాఫ్ట్‌వేర్ డిఫెక్ట్ ప్రిడిక్షన్ కోసం హైబ్రిడ్ మోడల్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్‌తో క్లాస్ అసమతుల్యత,ఫీచర్ తగ్గింపును పరిష్కరించడం అనే అంశమ్ పై పరి శోధన చేసారు.మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ సిఆర్ కె రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రమేష్ పొన్నాల ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్,హైదరాబాద్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. రమేష్ ను కుటుంబ సభ్యులు,మిత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచర్ల గ్రామ మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మాఅనాధ అబాగ్యుల వృద్ధశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అవునూరి రమేష్, అశోక్, భాను, మిత్ర అసోసియేషన్ సభ్యులు,మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్, వృద్ధు లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

**సూర్య కోనరావుపేట**

గిరిజనులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో లంబాడీలు ముఖ్యమైన సామాజిక వర్గంగా ఉన్నప్పటికీ మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నామన్నారు.గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజనులకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరారు.గిరిజనులను అనేక శతాబ్దాలుగా రాజకీయంగా పక్కన పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాగర్ నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడిగా మారిన చందుర్తి రోడ్లు

**- అధికార పాలనలో పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న గ్రామాల ప్రజలు**

**- దురుసుగా ప్రవర్తిస్తున్న గ్రామపంచాయతీ అధికారి - చోద్యం చూస్తున్న ప్రత్యేక అధికారులు**







**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని రామన్నపేట మల్యాల గ్రామాలలోని ప్రధాన రోడ్డు అలాగే సిసి రోడ్లపైకి నీళ్లు చేరడంతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తూ చిత్తడిగా మారడంతో ప్రజలు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు గత వారం పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఉన్న గుంతల ప్రదేశాలలో నీరు నిలువ ఉండి ప్రజలు నడవడానికి ఇబ్బందిగా మారింది ప్రజల ఇబ్బందులను చూస్తూ కూడా ఏ ఒక్క అధికారి గాని నాయకులు గానీ స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు చందుర్తి మండల కేంద్రంలోని గచ్చు బావి రామన్నపేట వెళ్లే అలాగే స్థానిక మున్నూరు కాపు సంఘ భవన్ ప్రక్కన గల మార్గంలో నీరు నిల్వ ఉండి రోడ్డు బురదమాయం కావడంతో నడవడానికి ఇబ్బంది పడుతున్న విధి ప్రజలు అలాగే రామన్నపేట గ్రామంలోని చందుర్తి రామన్నపేట వెళ్లే ప్రధాన రహదారిపై వర్షం కురిసిన ప్రతిసారి రోడ్లపైకి నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నట్లు నీరు నిల్వ ఉండడంతో రోడ్డుపై గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా మారుతుంది సీసీ రోడ్లపైకి నీరు చేరి నడవ లేని పరిస్థితిలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఒక మహిళ గ్రామపంచాయతీ అధికారికి ఫోన్ చేసి పరిస్థితిని వివరిస్తుంటే అధికారి ఆ మహిళపై అసభ్యంగా పదజాలంతో దురుసుగా మాట్లాడి ఏం చేసుకుంటావో చేసుకో అని ఫోన్ కట్ చేసే విషయం గ్రామంలో చర్చనీయంసంగా మారింది గ్రామంలో ఇళ్ళ నిర్మాణానికి అనుమతినిచ్చే విషయంలో కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి తమ ఇష్టానుసారము వ్యవహరిస్తున్నారని ఒకరికి ఒక న్యాయము మరొకరికి ఇంకో న్యాయము అన్నట్టు వ్యవహరిస్తున్నారని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు ఇంత జరిగినా ప్రత్యేక అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి రోడ్లను బాగు చేసి నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటే బాగుండునని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూలపల్లి కరకట్ట పై నడక నరక ప్రాయమ

**-ఇబ్బందులు పడుతున్న రైతులు.. కూలీలు -పట్టించుకునేవారే కరువు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

గత కొద్దీ రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి పెద్ద చెరువు కరకట్ట బురదమయంగా మారింది. ఈ చెరువు కింద పంటలు సాగు చేస్తున్న ఆయకట్టు రైతులు, కూలీలు తమ పొలాల వద్దకు వెళ్లాలంటే ఈ పెద్ద చెరువు కరకట్ట పై నుండే వెళ్ళిరావాల్సి ఉంటుంది. చెరువు కట్ట దారి బురదమయంగా మారి దిగబాటుగా తయారైంది. ఇందులో నుండి కాలినడక నడవడమే కష్టతరంగా మారిందని, ఎరువుల బస్తాలు తీసుకెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు, కూలీలు వాపోతున్నారు. గత కొద్దీ రోజులుగా చెరువు కట్ట పై దారి అద్వానంగా మారిన బాగు చేసేందుకు మాత్రం పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు కట్ట పై దారిని బాగుచేయాలని కోరుతున్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన జూలపల్లి చెరువు కట్ట దారిని బాగు చేసేందుకు సింగరేణి యాజమాన్యమైన ముందుకు రావాలని ఇక్కడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నిర్మూలన**

**- కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య ధర్మపురి:**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య, వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ లో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జ్వరాలు ప్రబలుతున్న వేళ ప్రజలు ఆందోళన చెందకుండా గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు రక్త పరీక్ష కిట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా స్టాక్ తగ్గినట్లయితే మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వంతో మాట్లాడి సరిపడినంత స్టాకును తెప్పిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులను నిర్మూలించ వచ్చునని అన్నారు. దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకున్నట్లయితే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతంగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాడిపడేసిన టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, పగిలిపోయిన కుండలలో వర్షపు నీరు నిలిచి దోమలు పెరగడానికి ఆస్కారం ఉందన్నారు. కావున ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.




**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్ మాట్లాడుతూ**

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు సరఫరా చేస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 230 డెంగ్యూ పాజిటివ్ గా నమోదు చేయబడ్డాయని, వీరి ఇంటి పరిసరాలలో 50 ఇండ్ల మేరకు ఐరిస్ స్ప్రే చేయించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, స్థానిక కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్, డిప్యూటీ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలి.

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**- మాత శిశు కేంద్రం ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అవసంమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ వైద్యులను ఆదేశించారు. గురువారం జగిత్యాల లోని మాత శిశు కేంద్రాన్ని ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.లు చూస్తున్నారు అని డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓపి సేవలను నిరంతరం గా అందుబాటులో ఉంచాలని సూచించారు. డాక్టర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి అని ఆదేశాలు ఇచ్చారు.ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందించాలని వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషేంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించాలని ఇంచార్జీని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**- మహిళకు తీవ్రగాయాలు**

**సూర్య మల్లాపూర్**



లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగిలిపేట్ గ్రామ శివారులో పక్క పక్కనే వ్యవసాయ భూమి కలిగి మొక్కజొన్న సాగు చేస్తున్న మొగిలిపేట్ గ్రామానికి చెందిన రాణవేని చిన్న లింబన్న (60), మల్యాల లింగు (50) ఇద్దరు ద్విచక్ర వాహనం పై చిలకల కావలికి అని తోటకు వెళుతున్న క్రమంలో ఖానాపూర్ నుండి మెట్‌పల్లి వైపు అతివేగంగా వెళుతున్న ఏపి 01 6399 నంబర్ గల లారీ ఢీ కొట్టింది. రక్తస్రావం ఎక్కువగా కావడంతో చిన్న లింబన్న అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన లింగు ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రాణవేణి రాజగంగు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ సయ్యద్ ముస్తక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# కొడిమ్యాల లో షార్ట్ సర్క్యూట్ తో మెడికల్ షాపు దగ్ధం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో మెడికల్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. కొడిమ్యాల గ్రామానికి చెందిన చిలుక రమేష్ అనే వ్యక్తి మండల కేంద్రంలో మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు. బుదవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో షాపు షటర్ తాళం వేసి ఇంటికి వెళ్లి పోగా అర్ధరాత్రి 12 గంటల సమయంలో షాపు నుండి మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు. అప్పటికే షాప్ పూర్తిగా కాలిపోవడంతో సుమారు 10 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని యజమాని రమేష్ తెలిపారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య మల్లాపూర్**



అక్రమంగా నిల్వ వుంచి తరలించటానికి సిద్దంగా వున్న 10క్వింటల్ ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో స్థానిక దుర్గమ్మ ఆలయం వద్ద గల ఓ షెడ్‌లో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ వుంచారన్న నమ్మదగిన సమాచారం మేరకు సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ కిరణ్ కుమార్ లు సిబ్బంది తో కలిసి దాడి చేసి సుమారు 10 క్వింటాల్ల బియ్యం స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని అక్రమంగా నిల్వ వుంచిన ఆకుల శ్రీకాంత్, పస్తం రాజేష్ ఖానాపూర్ కి చెందిన కొనుగోలు దారుడు ప్రభాకర్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా.. పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

## - అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పలువురు ప్రజా ప్రతినిధులు పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి శనివారం వస్తున్న సందర్భంగా స్థల ఏర్పాట్లను అధికారులతో ప్రజా ప్రతినిధులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు. రానున్న రోజుల్లో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు, బస్సు డిపో, ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా పెద్దపల్లి పట్టణంతో పాటు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని మంత్రుల పర్యటనను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, విద్యుత్ అధికారులు, పోలీస్ అధికారులు, పలు శాఖల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజుపై క్లారిటీ ఇవ్వాలి

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ప్రభుత్వం1271 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్ వేసిందని, నోటిఫికేషన్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజుపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని తెలంగాణ ఎన్ హెచ్ ఎం ల్యాబ్ టెక్నీషియన్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నోటిఫికేషన్ వేసినందుకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాలలో గురువారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా లక్ష్మారెడ్డి చెప్పిన విధంగా నోటిఫికేషన్‌లో చాలా అవకతవకలు ఉన్నాయని, ముఖ్యంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వడంపై ఖచ్చితమైన క్లారిటీ లేదని చెబుతూ ఏజెన్సీల ద్వారా ఇష్టానుసారంగా సర్వీస్ సర్టిఫికెట్స్ ఉద్యోగులు తెచ్చుకుంటారని విమర్శించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వ అధికారుల వద్ద ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ తీసుకువస్తున్నారని, ఇలా ఏజెన్సీల ద్వారా తేవడం వల్ల గత 25 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ లో పని చేస్తున్న ఉద్యోగులకు చాలా నష్టపోతామని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం ఏఎన్ఎం లకు సంబంధించిన నోటిఫికేషన్లో వెయిటేజ్ మార్కులు 30 మార్కులు ఇవ్వగా జ్యాగ్రికల్ సమాన క్యాడర్ అయిన ల్యాబ్ టెక్నీషియన్ల నోటిఫికేషన్ లో మాత్రం 20 మార్కులు వేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నోటిఫికేషన్ను పరిశీలించి వెయిటేజ్ ఇవ్వాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే నోటిఫికేషన్ పై కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం తీసుకోవాలి రవీందర్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లొ గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభత్వ నమోదు ఫోన్ నంబర్ కు (8800002024) మిస్ కాల్ చేసి మెసేజ్ ద్వారా బీజేపీ సభ్యత్వం నంబర్ పొందగలరు అని తెలిపారు. కార్యకర్తలకు సభ్యత్వ నమోదుకు ప్రకియ గురించి సూచనలు సలహాలు చేశారు. ప్రతి బూత్‌లో 250, సభ్యత్వాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అందుకోసం కార్యకర్తలు అందరూ పనిచేయాలని కార్యకర్తలే పార్టీ పునాదులు అని బిజెపి పార్టీ అభిమానులకు పార్టీ సభ్యత్వం అందించి భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించాలని కోరారు. తెలంగాణలో ప్రజలు బిజెపిని అదిరిస్తున్నారని దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం అవినీతి రహిత పాలనకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేశం, అంకం పద్మ, నాగరాజు, హరీష్, రామ చందర్ రావు,తిరుపతి రెడ్డి, అరుణ్ కుమార్, శేఖర్, తిరుపతి, శంకర్, నరేష్, వెంకట్రావు, రమణాచారి, భూమేష్, శ్రీధర్, చిరంజీవి, రాంగోపాల్, రాజు, శ్రీనివాస్, నరేష్ సుధాకర్, శివ, పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య -కోరుట్ల**



వినాయక నవరాత్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మూడవ వార్డు సంజీవయ్య నగర్‌లో వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్,కొంతం రాజు ,అన్నం అనిల్ ,సీనియర్ పాత్రికేయులు బలిజ రాజారెడ్డి ,కౌన్సిలర్లు గుండోజి శ్రీనివాస్ ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ హిందూ ధర్మం ప్రకారం గణనాథుని మొదటగా పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అని తెలుపుతూ ప్రతి శుభకార్యంలో ముందుగా గణనాథుని పూజలు నిర్వహించిన కలనే ఈ కార్యక్రమమైనా ప్రారంభిస్తాము కాబట్టి ఈ యొక్క వినాయకుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని అందరు కూడా ఆయురారోగ్యంగా అష్టైశ్వర్యం గా భోగభాగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు మోర్తాడ్ రాజశేఖర్ బొల్లె హరీష్, తాళ్లపల్లి మనోజ్ ,మాట్ల పృథ్వీరాజ్, తెడ్డు విజయ్, చిట్యాల ప్రభాకర్ ,చిట్యాల రాజశేఖర్, చిట్యాల మధు ,తళపెల్లి రాజాగంగారాం ,యాటం శేఖర్, కల్లేపల్లి కళ్యాణ్ ,బాపురపు స్వాగత్ ,రాజయ్యబొల్లె గంగాధర్ ,సంజీవయ్య నగర్ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వంచే అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డి నరేష్ అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ఉత్త వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపించేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాకేష్, వైద్య సిబ్బంది శోభారాణి, వెంకటరమణ, సంధ్య, లక్ష్మి, ఆశా, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మగ్గిడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ధర్మపురి**



మండలంలోని మగ్గిడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూం, మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని రోజువారి మెనూ ప్రకారం అందించాలని అన్నారు. ఇందులో భాగంగా కాంపౌండ్ వాల్ మరమత్తులను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ప్రిన్సిపాల్ని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, తహసీల్దార్ కృష్ణ చైతన్య, సంబంధిత అధికారులు ఉన్నారు.

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న అంబర్ పేట ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లుదర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే తెలుగు సినీ నటుడు రాజీవ్ కనకాల స్వామివారిని దర్శించుకున్నారు వారికిఆశీర్వచనం చేసి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహర నాథ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని గుడిసెల పేట గ్రామ పంచాయతి ఆవరణలో హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధులపై పద్మ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. పద్మ మాట్లాడుతూ గ్రామంలోని 240 మంది గ్రామ ప్రజలకు వీటిపై నివారణ మార్గం అవగాహన కల్పిస్తూ వీటికి నివారణ మార్గం ఒక్కటేనని ఎయిడ్స్ పేరు వింటేనే భయపడే రోజులు పోయాయి ఎయిడ్స్ వాదిపై అవగాహన కలిగి ఉండాలిని, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులపై సమాజంలో ఎలాంటి వివక్షత చూపకూడదని అంక్ వర్ పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఎఫ్ఈ హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హరీష, వర్కర్స్ మమత, సరళ, హెల్త్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్,పద్మపాణి సూపర్వైజర్,సుదర్శన్ గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## పూడూరులో పోలింగ్ స్టేషన్లను తనికి చేసిన డిపివో

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామంలో గురువారం పోలింగ్ స్టేషన్‌లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరణ్ తనికి చేశారు. ఈ సందర్భంగ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాసవి, గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చిన తహసీల్దార్

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని ఎరదండిబోడ కుల్దీపకు, వేముల కుర్తికోట రామానుజన్‌కు మీసేవ సెలెక్ట్ అయినందున అపాయింట్మెంట్ లెటర్ను ఇబ్రహీంపట్నం తహసీల్దార్ గురువారం అందించారు. మీసేవ అప్లై చేసుకున్న వారిలో వీరిద్దరూ సెలెక్ట్ కావడంతో వీరికి అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చినట్లు తెలిపారు.

# రుణ మాఫీ కాలేదని రెత్కతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం

## - బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి

**సూర్య - కథలాపూర్**



రుణ మాఫీ కాలేదని రెట్కతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని భూషణ్ రావు గ్రామానికి చెందిన రైతు రుణ మాఫీ కాలేదని ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సాగర్ రెడ్డి ని పరామర్శించారు. పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న సాగర్ ఆరోగ్యం గురించి డాక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ 2 లక్షల రుణాన్ని వెంటనే మాఫీ చేయాలని రైతులను చంపుతున్న ప్రభుత్వంగా గుర్తింపు పొందుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు రైతుల పాలిట శాపంగా మారిందని, కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి రైతులందరినీ రుణ విముక్తులను చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారనీ అన్నారు. గ్రామాల్లోని రైతులకు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, వ్యవసాయ అధికారులు వచ్చి రేషన్ కార్డు, కుటుంబ సర్వే చేసి రోజులు గడుస్తున్న ఎలాంటి రైతుకు రుణమాఫీ కాలేదని అన్నారు. 2 లక్షలు ఆపై ఎక్కువ రుణం ఉన్న రైతులకు కూడా వెంటనే రుణాన్ని మాఫీ చేయాలని, రైతు భరోసాను ఎకరానికి రూ. 15000 వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సాగర్ రెడ్డి కి మెరుగైన వైద్యాన్ని ప్రభుత్వం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ ,సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నరెడ్ల రవి , బీజేవైఎం నాయకులు కాసోజు ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# ఒకే రోజులో వినాయక నిమజ్జనం పూర్తి చేయాలి

**- రాత్రి 11 తర్వాత లౌడ్ స్పీకర్లను అనుమతించం**

**- సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల పట్టణంలో వినాయక నిమజ్జనాలు ఒకే రోజులో పూర్తి చేయాలని సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ మండప నిర్వాహకులను కోరారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహృద్భావ వాతావరణంలో వినాయక నిమజ్జనాలు ముగించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపడుతున్నామన్న ఆయన, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పెద్ద వినాయక విగ్రహాలు ఉన్న మండప నిర్వహకులు మధ్యాహ్నంలోపే తమ విగ్రహాలను వాహనాలపై ఎక్కించి మండపాలను తీసివేయాలని, వెనుక నుండి వచ్చే విగ్రహాలకు దారి కల్పించాలని కోరారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా రాత్రి 11 గంటల వరకు లౌడ్ స్పీకర్లను అనుమతిస్తామని తర్వాత ఎట్టి పరిస్థితుల్లో లౌడ్ స్పీకర్లను అనుమతించబోమని వెల్లడించారు. యువత మద్యం మత్తులో నిమజ్జన ఊరేగింపులో పాల్గొనకుండా నిర్వాహకులు కట్టడి చేయాలని సూచించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసి వేసి ఉంటాయి కాబట్టి, ఇళ్లలో, బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వ చేయడం కానీ, విక్రయించడం కానీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లడ్డు వేలం ప్రక్రియను కూడా సకాలంలో పూర్తి చేసి వినాయక నిమజ్జనాలు ఒకేరోజు పూర్తయ్యేలా పట్టణ ప్రజలు భక్తులు మండప నిర్వహకులు సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు.

# రైస్ మిల్లులో అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ రైస్ పట్టివేత

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం మాచాపూర్‌లోని శ్రీ రేణుకా రైస్ మిల్లులో అక్రమంగా నిలువ ఉంచిన 166 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులు గురువారం దాడి చేసి పట్టు కున్నారు. బియ్యాన్ని కోరుట్ల ఎం ఎల్ ఎస్ గోదాంకు, లారీని మేడిపల్లి పోలీసు స్టేషన్ కు తరలించి మిల్లర్ పై 6 ఏ కేసు నమోదు చేసినట్టు జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి తెలిపారు.

# సిరిసిల్ల నారాయణ పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూచర్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో గురువారం ఘనంగా ఇన్వెస్టిట్యూచర్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఎస్.పి అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. కరీంనగర్ జోన్ ఏ.జి.ఎమ్. చైతన్య రావు మాట్లాడుతూ నారాయణ సంస్థ నిర్వహించే ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకొని వారికి విధులు కేటాయించే ప్రక్రియను వారి విధుల గురించి,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్,ఇతర క్లబ్ మెంబర్లుకు బ్యాడ్జెస్,సాషెస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.ఎమ్.గోపాల్ రెడ్డి,ఆర్.ఎస్.టి లకపతి,ఆర్.ఐ.సత్యం రావు,ప్రిన్సిపాల్ జీమోల్ మేడం, కోర్డినేటర్ ప్రవీణ్,శ్రావని,అకాడమిక్ డీన్ మహేష్,వీ.పి.లు సుమన్ మేడం,రజిత,ఏ.ఓ. రాజేశం,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల నుండి అటవీ భూమిని కాపాడాలి

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తుల వినతి**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం శివంగలపల్లి అటవీ శివారులోని కుమ్మరి గుట్ట ప్రాంతంలో సర్వేనెంబర్ 17 లోని అటవీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకొని ప్రకృతిని సహజ సంపదను కాపాడాలని గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 17 లో గతంలో గ్రామంలో పట్వారిగా పని చేసిన నూలి బాలకృష్ణారావు కుమ్మరి గుట్ట ప్రాంతాన్ని రెవెన్యూ రికార్డులలో తన పేరున నమోదు చేసుకున్నాడు. దీంతో గత ప్రభుత్వాలు ఇచ్చిన రైతుబంధు తన వారసులకు రావడంతో మండల తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా రైతుబంధును నిలిపివేశారు. కానీ కొందరు భూ ఆక్రమణదారులు కుమ్మరి గుట్టపై కన్నేసి అటవీ చట్టాలను,మైనింగ్,రెవెన్యూ చట్టాలను తుంగలో తొక్కి జెసిబి, డోజర్ లతో భారీ చెట్లను ధ్వంసం చేసి భూమిని చదును చేస్తున్నారు. దీంతో రెవెన్యూ అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ఫారెస్ట్ అధికారులు అది మా పరిధికి రాదని రెవెన్యూ అధికారులు మాత్రమే చర్యలు తీసుకోవచ్చని చెబుతున్నారని కానీ రెవెన్యూ అధికారులు స్పందించడం లేదన్నారు. కుమ్మరి గుట్ట ప్రాంతాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకొని అటవీ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరారు.

# ఆయిల్ ఫామ్ క్షేత్రాల పరిశీలన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలోని ఆయిల్ ఫామ్ రైతు క్షేత్రాలను గురువారం ఉద్యాన శాస్త్రవేత్త గుడిపెల్లి వేణుగోపాల్ కంపెనీ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు తెలిపారు. రైతులందరూ ప్రస్తుతం ఖడ్గమృగం బీటిల్, పురుగు ఉధృతి ఉందని, రైతులు దానిని వెంటనే నివారించాలని అన్నారు. నివారణకు పెద్ద కీటకాలను, ఎరలు వాడి పట్టి చంపాలని, ఎరలో పడి చనిపోయేలా చర్యలు తీసుకోవాలని, ఎరలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎకరాకు రెండు, మూడు వినియోగించవచ్చు అని, జీవన వాహకాల ద్వారా కూడా నివారించవచ్చని, మెటారైజం అనిసిపోలియే రెండు కిలోలను తీసుకుని 100కిలోల కంపోస్ట్‌లో కలిపి చెట్టు, చెట్టుకి కిలో వరకు వేసుకోవాలని లేదా 10 గ్రాములను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని అన్నారు. ఇదే మెటారైజం ద్రవ రూపంలో దొరికితే ఒక మిల్లీ లీటర్ నీటితో పిచికారి చేయాలని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు.

# ఐకేపీకి దారి పరిశీలన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేటలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఏర్పాటైన నూతన ఐకేపీ కొనుగోలు కేంద్రానికి వెళ్లే మార్గం కొరకు గురువారం ఆర్.ఐ. కుక్క మహేష్ దారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్వల శంకర్, దాసరి శివ, దుర్కి కొమురయ్య, నేదురు సురేష్, బర్పటి కొమురయ్య, బర్పటి రాజేశం, శ్రీధర్ల నారాయణ, బొజ్జ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 16న హుజురాబాద్‌లో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవ ముగింపు నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణం లోని కరీంనగర్ రోడ్‌లో గల కాకతీయ కెనాల్ వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్ల గురించి ప్రత్యక్షంగా అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని వినాయక విగ్రహాలను ఒక క్రమ పద్ధతిలో నిమజ్జనం జరిగే విధంగా చూడడానికి చర్యలు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్ల గురించి, త్రాగునీరు లైటింగ్, వైద్య శిబిరం ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే విజయవంతంగా నిమజ్జనాన్ని ముగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, ఎస్ఆర్ఎస్పి ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ రాము, హుజురాబాద్ డిప్యూటీ డిఎం, హెచ్ ఓ డాక్టర్ చందు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, ఇంచార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, సానిటరీ జవాన్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ హిందీ భాషతో పోల్చుకుంటే తెలుగు భాష అంత ముఖ్యం కాదని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం జరిగిందని అన్నారు. తెలుగు భాషను అవమానించిన రాహుల్ గాంధీ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలను అవమానించారని అన్నారు. ప్రతిసారి ఏదో ఒక రకమైన వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తూ తెలుగు ప్రజలను తెలుగు జాతిని హిందువుల దేవుళ్ళను అవమానపరుస్తు, తెలంగాణ ప్రజల మనోభావాలు కించపరిచే విధంగా వాక్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జింక వెంకటి ,మోతుకు మోహన్, బెంద్రపు శ్రీనివాసరెడ్డి ,వీరమళ్ళ శ్రీనివాస్, నర్సయ్య ఎల్లం లచ్చిరెడ్డి, మల్లేశం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**- మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ గేమ్స్ ప్రారంబించారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్.జి.ఎఫ్( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడలను ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్, మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రాజేష్ లతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఎస్. జి.ఎఫ్ క్రీడల జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అన్నారు. అనంతరం ఎస్.జి.ఎఫ్ క్రీడల ప్రతిజ్ఞను విద్యార్థులదే చేయించారు. వాలీబాల్ పోటీ లను స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ సర్వీస్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ జి ఎఫ్ క్రీడల సెక్రటరీ సమ్మయ్య, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పావని, విజయలక్ష్మి, జయప్రద, రబియా బస్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కిషన్ నాయక్, బాల్ రెడ్డి, చంద్రశేఖర్, ముని ప్రసాద్, లింగారెడ్డి, మల్లేశం, రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు చైతన్య, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**సూర్య కొత్తపల్లి**

గణేశుడి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) అన్నారు. గురువారం మానకొండూర్, చింతకుంట, కొత్తపల్లి చెరువులను పరిశీలించారు. నిమజ్జనంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మ కోసం బిజెపిలో చేరండి

## - మాడ గౌతమ్ రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలం లోని సిరిసీడు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. యువత పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోడీకి మద్దతుగా పెద్ద ఎత్తున బిజెపిలో చేరాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే 18 కోట్ల సభ్యత్వలతో ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం గల రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవడంలో మోడీ సఫలీకృతమయ్యాడని గౌతమ్ రెడ్డి



కొనియాడారు. నరేంద్ర మోడీ చేస్తున్న సేవలను గుర్తించిన దేశ ప్రజలు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీకి అండగా నిలిచారని ఉద్ఘటించారు. ప్రజల ఆశీస్సులతో దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ ఎన్నికయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో పాలించిన బిఆర్ఎస్ పట్ల ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పట్ల తెలంగాణ ప్రజలకు విశ్వాసం పోయిందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని దానికి అనుగుణంగా ఇప్పటినుండే బిజెపి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని గౌతంరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి బిజెపి కార్యకర్త సభ్యత్వ నమోదులో పాల్గొని ప్రతి బూతులో 200 పైచిలుకు సభ్యత్వాలు అయ్యే విధంగా కృషి చేయాలని బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, సభ్యత్వ నమోదు మండల కన్వీనర్లు మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, గురుకుంట్ల సాంబన్న, ఎండి షఫీ ఖాన్, ఆరెల్లి శ్రీనివాస్, కంకనాల సురేందర్ రెడ్డి, కందాల రాజేందర్, రావుల విజయ్ బాబు, మురహరి శంకర్, ఉప్పు దుర్గయ్య, జంగం సమ్మయ్య, ముదుపు బాపు రెడ్డి, కొత్త శ్రీనివాస్, బండి రాజు, తాళ్ళ పాపి రెడ్డి, తుపాకుల సతీష్, ఇంగ్లే రమేష్, చల్ల జగన్ రెడ్డి, తిప్పరబోయిన సమ్మయ్య, ఉప్పు దుర్గయ్య, గురుకుంట్ల సంజీవ్, కళాల సంజీవ్ రెడ్డి, మామిడి విజయ్, జోడు సంపత్, లింగయ్య, మహంకాళి రమ, భోగం సమ్మయ్య, కొక్కుల దేవేందర్, భోగం అశోక్, కాంపేట సంతు,పాకం భిక్షపతి,రెడ్డి కుమార్, బొమ్మీడి తిరుపతి, రాం శివ,రాకేష్, శ్రీనివాస్, ఒద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి చెందడం పట్ల బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం పట్ల మాజీ ఎం.పీ. బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సీతారం ఏచూరి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని తెలిపారు.నాలుగు దశాబ్దాల కాలం నుంచి సీతారాంతో వ్యక్తిగత పరిచయం ఉందని, గత ఏడాది వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో సీథారాంతో కలిసి పాల్గొన్నట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు.బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ తో కలిసి పలుమార్లు సేతారాంతో భేటీ అయినట్లు వినోద్ కుమార్ తెలిపారు.సీతారం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని, సీతారం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు అని వినోద్ కుమార్ అన్నారు.

## కౌశిక్ ను హెచ్చరించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**



మహిళలను కించపరిస్తే తగిన బుద్ధి చెబుతామని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి మాట్లాడుతూ కౌశిక్ రెడ్డికి మహిళల పట్ల గౌరవం లేదని గతంలో కూడా అనేకసార్లు మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశాడని విమర్శించారు మరోసారి పునరావృతమైతే నియోజకవర్గంలో తిరుగనియ్యమని కాంగ్రెస్ నేతల హెచ్చరించారు కౌశిక్ రెడ్డి చిత్రపటం లోని నాలుకని ఫినాయిల్ తో శుభ్రపరచారు కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య బొంగుని వీరన్న మారపల్లి బిక్షపతి దేశిని సదానందం బొద్దుల రవీందర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు

## సీతారాం ఏచూరి ఒక ప్రజాపోరాట యోధుడు

### - ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్

**సూర్య కొత్తపల్లి**



సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల న్యాయవాది ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. ఏచూరి మరణంతో ఒక ప్రజాపోరాట యోధుడిని కోల్పోయామని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకే తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని వివరించారు.

## జిల్లాలోనే బిజెపి సభ్యత్వ నమోదు మండలం ముందు ఉండాలి

### - జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మోడ వెంకటే రెడ్డి .

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యాచరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సభ్యత్వ నమోదు కార్యాచరణ ప్రణాళిక లో ముందుండాలని కార్యకర్తలకు తెలిపారు ప్రతి బూతు నుంచి 200 నమోదు చేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఉపాధ్యక్షుడు కోహెడ అశోక్ ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనుక సాగర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిజిలి సారయ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



అమెరికా డల్లాస్ లో పాల్గొన్న కార్యక్రమంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వివాదస్పద వాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆరోపించారు. రాహుల్ గాంధీ హిందీ భాషతో పోల్చుకుంటే తెలుగు భాష అంత ముఖ్యం కాదని తెలుగు భాషను అవమానించిన రాహుల్ గాంధీ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ తెలుగు జాతిని హిందువుల దేవుళ్ళను అవమానించడం పరిపాటిగా మారిందని అన్నారు.రాహుల్ గాంధీకి భారతదేశంలో చోటు లేదని,హిందీ భాషతో తెలుగు భాష అంత ముఖ్యమైనది కాదని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న క్రమంలో సిరిసిల్ల పోలీసులు అత్యుత్సాహంతో అరెస్టు చేయడం కాంగ్రెస్ పాలనకు అద్దం పడుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ చేసిన వివాహస్పద వ్యాఖ్యలపై స్పందించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనగంటి నరేష్,గాజుల సదానందం,ఊరకొండ రాజు,పండగ మాధవి, పంపరి అర్జున్,అంకారపు రాజు,వంగ అనిల్,రచ్చ రాహుల్,కొరంపల్లి రమేష్,తాటి పాముల సత్యం,వేముల సురేష్,గుడ్ల సురేష్,కొండ మణికాంత్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక గా తనిఖీలు చేసిన మండల వ్యవసాయ అధికారి వెంకటేష్

**సూర్య శంకరపట్నం**

మండల కేంద్రములోని కేశవపట్నం లో గల సోమేశ్వర ఫెర్టిలైజర్ మహాలక్ష్మి ఫెర్టిలైజర్ లను మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించి అధిక రేట్లకు అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారని స్టాక్ వివరాలు రేట్లు ప్రతి షాపు రోజు డిస్ప్లే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువగా అమ్మ వద్దని షాపు యజమానులకు సూచించారు ఎవరైనా అధిక రేట్లకు విక్రయించినారని రైతులు ఫిర్యాదు చేస్తే షాపుల లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ్ కుమార్ పాల్గొన్నారు

## వీణవంకలో మహా అన్నదాన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వీణవంక మండల కేంద్రంలో అంకూస్ పల్లె శ్రీ వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని, మాకు సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు, మహిళలకు, యువకులకు, కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో మరింత ప్రతిష్టంగా గణేశుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ ఐడిసి బూట్ క్యాంపులో పాల్గొన్న మోడల్ స్కూల్ బృందం

**సూర్య, వీణవంక**



హైదరాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన రెండు రోజుల ఇన్నోవేషన్ డిజైన్, ఎంటర్ప్ యూనర్షిప్ బూట్ క్యాంప్ లో తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకుల ఉపాధ్యాయులు శ్రావణ్, విద్యార్థి భరతసింహా రెడ్డి పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా శిబిరంలో విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడం, సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కనుగొనడం, నూతన ఆవిష్కరణలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, జాతీయ ఇన్నోవేషన్ కౌన్సిల్ నిర్వహించాయి. మోడల్ స్కూల్ బృందాన్ని పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించండి

### - ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత

**సూర్య, వీణవంక**



తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించండి అని వీణవంక కేంద్రంలోని ఎమ్మార్వో కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రకటించినటు వంటి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలాలను త్వరగా అమలు పరచాలని, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ఆదుకోవాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి, వీణవంక మండల అధ్యక్షులు సంపత్, కందే మహేందర్, సంఘీ గట్టయ్య, దేవునూరి అంకూస్, తాటిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో రెండు సంవత్సరాల బాలుని రక్తదానంతో ఆదుకున్న ఆసరా ఫౌండేషన్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఈ నెల ఐదవ తేదీన ప్రారంభించబడిన ఆసరా ఫౌండేషన్ కరీంనగర్ ఆపదలో రెండు సంవత్సరాల బాలుడిని రక్తదానంతో ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు గోపికృష్ణ తెలిపారు. సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం వాసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి నిహాంత్ (02) రక్తహీనతతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో అత్యంత అరుదైన "ఏబి నెగిటివ్" రక్తం అవసరమై ఫౌండేషన్ సంప్రదించగా కొత్తపల్లి రూరల్ మండలం వన్నారం గ్రామానికి చెందిన సంస్థ సభ్యుడు జాడి అనిల్ వెంటనే స్పందించి పదవసారి రక్తదానంతో ఆదుకున్నాడు. ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన అనిల్ ను సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపికృష్ణ, సభ్యులు కే. ప్రవీణ్ కుమార్, జి. తిరుపతి, ఏం. రవి చందర్, ఎస్. నిఖిల్ తదితరులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ జిత్తు పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన దర్శనపు రాములు గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా ఆకుటుంబానికి గురువారం తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ పరమార్శించారు. నిరుపేద కుటుంబానికి ఆసరా సహాయంగా 50 కిలోల బియ్యం ను అందజేశారు. ఆయన తో పాటు అంబెడ్కర్ సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దేశవ్యతిరేక వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజెపి

**- విదేశాల్లో దేశ ప్రతిష్టను మంటగలుపుతున్న కాంగ్రెస్ - రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా ఆందోళన**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

విలాసాల కోసం విదేశీ పర్యటనలు చేసిన ప్రతీసారి దేశంపై విద్వేషం వెళ్ళగక్కుతున్న రాహుల్ గాంధీకి తగిన గుణపాఠం చెప్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ గారి సూచన మేరకు గురువారం కమాన్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టి, రోడ్డుపై బైఠాయించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పలువురు నాయకులు మాట్లాడుతూ, భారతదేశంపై, ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. హిందువులపై నిలువెల్లా విద్వేషం కలిగిన కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని వారు పిలుపునిచ్చారు. ఇంటి సమస్యను ఇంట్లో మాట్లాడకుండా విదేశాల్లో మాత్రమే



వ్యాఖ్యానించడం వెనక మతలబు ఏమిటో కాంగ్రెస్ నేతలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశద్రోహులతో, ఉగ్రవాదులతో, విచ్ఛిన్నకర శక్తులతో రాహుల్ గాంధీ వరుసగా సమావేశమవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పలన్నారు. అమెరికాలోని మీడియా సైతం రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలపై విస్మయం వ్యక్తం చేశాయని, అసలు రాహుల్ గాంధీ భారతీయుడా..లేదా పాకిస్తానుకు చెందిన నాయకుడా అని వ్యంగ్య కథనాలు ప్రచురించినట్లు వారు వివరించారు. దేశం పట్ల, ప్రధాని పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డ రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించారు. రాహుల గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించిన బిజెపి శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వారి నుండి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను లాక్కొన్నారు. ఈ క్రమంలో పోలీసులు కార్యకర్తలకు మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఆందోళనలో బిజెపి నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు ఈర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ కోదాటి రమణారావు, వేల్పుల రాజన్న, కారంగుల శ్రీనివాస్ గుడ్ల సతీష్,వేల్పుల రమేష్ శ్రీధర్, కుక్క వంశీక్రిష్ణ, గాదాసి సతీష్, పెర్క సాగర్, ఊమేష్, పూదరి హరీష్, చిటవేన సదయ్య, సంతోష్, కుక్క అంజి, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి వద్ద ఘనంగా దీపోత్సవం

**సూర్య బోయినపల్లి**



వినాయక చవితి పర్వదినాలు పురస్కరించుకుని బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద మహిళా భక్తులచే ఘనంగా దీపోత్సవం నిర్వహిం చారు. ఓంకారం, శివలింగం ఆకారాలలో ప్రమిదలను వరుస క్రమంలో ఉంచి చమురుతో కూడిన వత్తులను వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. ఇట్టి దీపోత్స కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర యూత్ సభ్యులు, యువకులు మహిళలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలి.

**- ఎస్ జి ఎఫ్ చైర్మన్. బన్నాజీ - ముగిసిన మండల స్థాయి క్రీడలు.**

**సూర్య.ఇల్లంతకుంట**

విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్ జి ఎఫ్ చైర్మన్, మండల విద్యాధికారి బన్నాజీ అన్నారు.గత రెండు రోజులుగా మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు గురువారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బన్నాజీ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు చదువు, క్రీడల్లో రాణించే విధంగా నిర్వహించడం జరిగిందన్నారు. మండల స్థాయి క్రీడల్లోప్రతిభ కనబర్చిన క్రీడ విద్యార్థులను జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడల్లో కుడా ప్రతిభను కనబర్చి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్ జి ఎఫ్ లో అండర్ 14,17 ల విభాగాలలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అథ్లెటిక్స్ క్రీడపోటిల్లో సుమారు గా 250,బాలూరు, 200 మంది బాలికలు పాల్గొన్నట్లు కన్వీనర్ సంపత్ రావు,వ్యాయమ ఉపాధ్యాయులు సాన బాబు లు తెలిపారు. అనంతరం ఎం ఇ ఓ బన్నాజీ, సంపత్ రావు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గాలిపల్లి హై స్కూల్ ఇంచార్జి హెచ్ ఎం. వేముల అశోక్ రెడ్డి, పి ఇ టి లు సాబీర్, రాజు, రాధా రాణి, మామిడి శ్రీను, తిరుపతి లు పాల్గొన్నారు.

## కళాశాల,గురుకుల ల్లో లైంగిక వేధింపులపై పోలీసుల అవగాహన.

**సూర్య.ఇల్లంతకుంట.**

మండలకేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల ల్లో లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వుంటే పోలీసులకు 100 డయల్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చని ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం కళాశాల, గురుకుల పాఠశాలల్లో వేర్వేరు సమయాల్లో విద్యార్థులకు లైంగిక నేరాల వేధింపులపై, బ్యాడ్ టచ్ గుడ్ టచ్ లాంటి పై అవగహన కల్పించారు. ఎవరైనా తెలియని వ్యక్తులు ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే 100,1098 ల నెంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివారాలు గొప్యంగా ఉంటయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది వున్నారు.

## అన్నపూర్ణ జలాశయంలో 2.65 టి ఎం సి నీళ్ళు.కొనసాగుతున్న ఎత్తిపోత

**సూర్య. ఇల్లంతకుంట.**

మండలంలోని అనంతగిరి లోని అన్నపూర్ణ జలాశయం కు మిడ్ మానేరు నుండీనీరు ఎత్తిపోత కొనసాగుతుందని నీటి పారదల శాఖ డి ఇ దేవేందర్ గురువారం తెలిపారు.అన్నపూర్ణ జలాశయంలో ప్రస్తుత జలం నిల్వ 2.65 టిఎంసి లుండగా, మిడ్ మానేరు నుండీ 6400క్యూసెక్కుల నీరు రాగా, 11 వ ఫ్యాకేజి అయిన రంగనాయక జలాశయం లోకీ 6600 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు ఏఇ సమరసేన తెలిపారు. రెండు పంపులు రన్ అవుతున్నాయన్నారు.

## శాంతియుత వాతావరణం లో వినాయక నిమజ్జనం జరపాలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో తంగళ్ళపల్లి మండలం కి చెందిన వినాయక మండపాల నిర్వహకులతో తంగళ్ళపల్లి ఎస్సై డి సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహి ంచగా దీనికి హాజరైన సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలంలో ఉన్న 30 గ్రామాల్లో మొత్తం 237 వినాయకులని ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగినదని, అట్టి అన్ని వినాయకులను జియో టాకింగ్ చేసి ప్రతిరోజు బ్లూటూత్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండడానికి అగ్నిమాపక నిరోధ వస్తువులు పెట్టాలని వినాయకుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని,వినాయకుని నిమజ్జనాన్ని వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. ఇప్పటికే మండలంలో కొన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం ప్రారంభం అయ్యాయని ఆయన అన్నారు. ఈ నెల15,16,17 తేదీలలో ఎక్కువ మొత్తంలో వినాయకుల నిమజ్జనం ఉన్నదని ఈ రోజులలో నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు,చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు వినాయక నిమజ్జన సమయంలో మహిళలు,వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్నవారు ముందు రోజే రూట్ ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభాయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- ఎన్నికల్లో హామీని నిలబెట్టుకోవాలి..ఉపాధ్యాయ సంఘాలు**

**సూర్య. ఇల్లంతకుంట**

ఉద్యోగులకు పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని అమలు చేయాలని ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘాలు డిమాండ్ చేశాయి.గురువారం మండల కేంద్రమైన ఇల్లంతకుంట స్కూల్ కాంప్లెక్స్ సమావేశం లో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీంని పునరుద్ధరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ముక్తకంఠంతో కోరారు. అనంతరం సంతకాలు చేసి ప్రభుత్వానికి అందజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి ,తుంకుంట రామలింగారెడ్డి, వంశీ క్రిష్ణ, ఎల్లేశ్వరం , సుద్దాల రమేష్, అవునూరి సరోజ, మల్లెంకి స్రవంతి, లలిత తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి కాంగ్రెస్ కుట్రపూరితం

**- మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి**

**సూర్య. ఇల్లంతకుంట**



హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి అమానుషమని, కాంగ్రెస్ పార్టీ కుట్ర పూరితమేనని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పాత్రికేయులకు పత్రిక ప్రకటనలో అరికపూడి గాంధీ అనుచరులను వెంట వేసుకొని తోటి ఒక శాసనసభ్యుడిపై దాడి చేయడం హేయమైన చర్యఅని, కాంగ్రెస్ లో చేరలేదు ఇంకా బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నన్న అరికపూడి గాంధీ మాటలకు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా రేపు ఉదయం అరికపూడి ఇంటికి వెళ్లి ఇంటిపై బి ఆర్ ఎస్ జెండా ఎగురవేసి అతనికి పార్టీ కండువా కప్పి కేసీఆర్ దగ్గరికి తీసుకెళుతానన్నారు. రాజకీయాల్లో మీ అభిప్రాయం చెప్పాలి కానీ సమాధానం చెప్పకుండా కౌశిక్ రెడ్డి పై వాడరాని భాష మాట్లాడుతూ దాడికి రావడం సిగ్గు చేటన్నారు. గులాబీ జెండాతో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికపూడి గాంధీ, మిగతా ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలో పోటీ చేయాలని,లేకుంటే రాబోయే రోజుల్లో న్యాయస్థానంలో, ప్రజాకోర్టులో మీకు శిక్ష తప్పదని హెచ్చరించారు.

## సింగరేణి సులబ్ కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలి

**-ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే సులబ్ కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ లోపు సింగరేణి సర్క్యూలర్ ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో ఆర్జీ-2 డీజీఎం, పర్సనల్ మేనేజర్ అనిల్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్ మాట్లాడుతూ సింగరేణి సులబ్ కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు వేయాలని, సింగరేణి సర్క్యూలర్ ప్రకారంగా వేతనాలు ఏడో తేదీ లోపు చెల్లించాలని అనేక సార్లు చెప్పడం జరిగిందని కానీ ఈ కాంట్రాక్టర్ 20-25 తేదీల వరకు కూడా జీతాలు చెల్లించడం లేదని అన్నారు. అధికారులు సక్రమంగా బిల్లులు చేయడం లేదని అంటున్నాడని, అందుకోసం ఈ విధంగా ఈ కాంట్రాక్టర్ దాటవేస్తూ జీతాలు ఇవ్వడం లేదని, దీనివల్ల పాల బిల్లు, డిసి బిల్లు, గ్రూపు చిట్టీలు, కిరాణా బిల్లులు, కరెంటు బిల్లులు చెల్లించడంలో సులబ్ కార్మికులు తీవ్రమైన ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి సులబ్ కార్మికులకు సింగరేణి సర్కులర్ ప్రకారంగా ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సులబ్ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు ఎస్.లలిత, కార్యదర్శి కొయ్యల వెంకటమ్మ, రామగుండం రీజియన్ అధ్యక్షురాలు డి.బుచ్చమ్మ, ఉపాధ్యక్షులు వేముల రమేష్, ఎస్.మల్లేష్, కలమ్మ, సరోజన, రాజేశ్వరి, శారద, పాల్గొన్నారు.

## యామపూర్ యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**సూర్య ఇబ్రహీంపట్నం**

శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపూర్ గ్రామంలో యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామివారికి 21 రకాలుగా నైవేద్యాలు సమర్పించారు. యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షులు తుపారపు జలంధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అన్నదాన కార్యక్రమానికి ముందుకొచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అర్చకులు నవీన్, మరియు అన్నదాతలు, యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షులు తోపరపు జలంధర్,ఉపాధ్యక్షులు జెడి విజయ్, రేండ్ల మహేందర్, సభ్యులు జేడి అశోక్, చెదలు శేఖర్, మిరిదోడి నాగరాజు, చెదలు విక్రమ్ , బస రాజేందర్, కాస మహేందర్, చెదలు నరేష్, బందేల రాజేందర్ , బందేల చిన్న రాజేందర్ , కాస దశరథ ,కాస రఘు, నాయిని హరీష్, కాస శ్రీకాంత్, గుగ్గిల్ల ప్రశాంత్ గౌడ్, బందేల రాజు , గుగ్గిల్ల ప్రణయ్ గౌడ్,జిల్లా సురేందర్ గౌడ్, గోసం శ్రీనివాస్ , గనరపు వంశి, పల్లేమీది మహేందర్, బండేల,రవితేజ, శేఖర్,దినేష్,దేవేందర్,రాజు, ఆశిష్, శేషి , గడ్డం శేషీ,గంట అజయ్, కాత్యం మహేందర్,కార్తీక్, అగ్గు రాకేష్, సందీప్, పవన్ రెడ్డి, బందేల రూపేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## - డి.ఎస్.పి ఉమామహేశ్వర్ - ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ

సూర్య ఇబ్రహీంపట్నం

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని డి.ఎస్.పి ఉమామహేశ్వర్ సూచించారు.గురువారం వార్షిక తనిఖీ లో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా



పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%౦% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై అనిల్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్.సి.సి లో మేజర్ గా పదోన్నతి పొందిన రవీంద్రబాబు

సూర్య, హుజురాబాద్ రూరల్:

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాధిపతిగా పనిచేస్తున్న కెప్టెన్ డాక్టర్ కల్లం రవీంద్రబాబు కి ఎన్.సి.సి లో మేజర్ గా పదోన్నతి లభించింది. ఎన్.సి.సి లో మేజర్ స్థాయి అనేది అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ క్యాడర్ అత్యుత్తమమైన ర్యాంకు, ఈ ర్యాంకు పొందడానికి రవీంద్రబాబు రిప్రెషర్ కోర్స్ ని విజయవంతముగా పూర్తి చేశారు. అనంతరం నాగపూర్ లోని ట్రైనింగ్ అకాడమీలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులయ్యారు. ఎన్.సి.సి విభాగము ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమాండర్ వి.ఎం. రెడ్డి, గ్రూప్ కమాండర్ కలోనియల్ సునీల్ అబ్రహం, కాలోనియల్ డానియల్ లు గురువారం రవీంద్ర బాబుకి మేజర్ స్థాయిని ప్రకటించారు. కాగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలో మేజర్ స్థాయి పొందిన ఎన్.సి.సి అధికారులలో రవీంద్రబాబు ఒక్కడే ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్, అధ్యాపకులు రవీంద్రబాబును అభినందించారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ పై క్లారిటీ ఇవ్వాలి

## - ఎన్హెచ్ఎం ల్యాబ్ టెక్నీషియన్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వ లక్ష్మారెడ్డి

సూర్య జగిత్యాల ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం1271 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ పై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని తెలంగాణ ఎన్ హెచ్ ఎం ల్యాబ్ టెక్నీషియన్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నోటిఫికేషన్ వేసినందుకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మారెడ్డి మాట్లాడారు.

నోటిఫికేషన్ లో చాలా అవకతవకలు ఉన్నాయని, ముఖ్యంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ ఇవ్వడంపై ఖచ్చితమైన క్లారిటీ లేదని చెబుతూ ఏజెన్సీల ద్వారా ఇష్టానుసారంగా సర్వీస్ సర్టిఫికెట్స్ ఉద్యోగులు తెచ్చుకుంటారని విమర్శించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వ అధికారుల వద్ద ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ తీసుకువస్తున్నారని, ఇలా ఏజెన్సీల ద్వారా తేవడం వల్ల గత 25 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న ఉద్యోగులము చాలా నష్టపోతామని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం ఏఎన్ఎం లకు సంబంధించిన నోటిఫికేషన్ లో వెయిటేజ్ మార్కులు 30 ఇవ్వగా దానికి సమాన క్యాడర్ అయిన ల్యాబ్ టెక్నీషియన్ల నోటిఫికేషన్ లో మాత్రం 20 మార్కులు వేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నోటిఫికేషన్లు పరిశీలించి వెయిటేజ్ ఇవ్వాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే నోటిఫికేషన్ పై కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి

సూర్య,రాయికల్



పట్టణాల్లో,గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి సూచించారు. రాయికల్ మండలంలోనీ ఒడ్డెలింగాపూర్, వస్థాపూర్,కటకాపూర్, మహితాపూర్,అయోధ్య, రాజానగర్ గ్రామ పంచాయతీలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పారిశుధ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలని, పంచాయితీ కార్యదర్శిలకు అదేశాలు జారీ చేసారు.ప్రతి రోజు ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరుగాలనీ,సీజనల్ వ్యాధులు రాకుండా దోమల మందు పిచికారి, డ్రై డే,క్లోరినేషన్ లాంటి చర్యలు తీసుకోవాలని.అదేవిధంగా ఇట్టి విషయం లో నిర్లక్ష్యం చేస్తే పంచాయితీ కార్యదర్శిల పై,సిబ్బంది పై చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. పన్నులు వసూలు పురోగతి అడిగి తెలుసుకున్నారు.గ్రామపంచాయితిలు 100% పన్నులు వసూలు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు.మిగులు పనులు కూడా ఈ వారం లో పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించి, రికార్డ్ నిర్వహణ మెరుగు చేయడానికి అదేశాలు జారీ చేశారు.ఇట్టి విషయం లో ఎంపిడిఓ, ఎంపీ ఓ ప్రతి రోజు గ్రామ సందర్శన చేయాలి అని అదేశాలు జారీ చేశారు.ఇట్టి కార్యక్రమం లో ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అప్రెంటిషిప్ శిక్షణ పొందుటకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్య, సెంటినరీ కాలనీ



ఐటిఐ శిక్షణ పొందిన యువతీ, యువకులు సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో అప్రెంట ిషిప్ చేసేందుకు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల యువతి, యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనా రాయణ పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి వివిధ ట్రేడ్ల ఐటిఐ(ఎన్ సి వి టి) అభ్యర్థులకు మినిస్టిరీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ప్రెన్యూర్షిప్ (యం.ఎస్.డీ.ఈ) రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ప్రెన్యూర్షిప్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ నందు నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్(యన్.ఏ.పీ.ఎస్) వెబ్ పోర్టల్ నందు ముందుగా అభ్యర్థులు తమ వివరాలను పొందుపరచవలెనని తెలిపారు. అప్రెంటిస్షిప్ శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్ (www.apprenticeshipindia.org)లో తమ పేర్లను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే కంపెనీ వెబ్ పోర్టల్ (www.sccimines.com/apprenticeship)లో ఆన్లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ), లేకపోతే దరఖాస్తు తిరస్కరించబడుతుందని తెలిపారు. సింగరేణి వెబ్ పోర్టల్ 07.09.2024 నుండి 23.09.2024 వరకు తెరవబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును 09.09.2024 నుండి పోర్టల్లో నమోదు చేసుకోవాలని, ఈ నెల 24వ తేదీలోపు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయం నందు అందజేయాలన్నారు. ఆసక్తి గల వారు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జీ ఎఫ్) నిర్వహించిన పోటీలలో మెడల్స్ సాధించిన కేపీఎస్ విద్యార్థులు

సూర్య కోరుట్ల టౌన్



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జీ ఎఫ్)వారు కోరుట్ల మండల స్థాయిలో కోరుట్ల కాలేజ్ గ్రౌండ్ యందు నిర్వహించిన వివిధ స్పోర్ట్స్ విభాగాలలో కోకో , కరాటే మరియు అథ్లెటిక్స్ లో కెపిఎస్ విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది వీరిలో 17 ఇయర్స్ 1500 మీటర్ గర్ల్స్ రన్నింగ్ విభాగంలో కెపిఎస్ 8త్ క్లాస్ విద్యార్థిని డి. మానస మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది మరియు 14 ఇయర్స్ 400 మీటర్స్ రన్నింగ్ బాయ్స్ విభాగంలో గీతేష్ సోనీ నైన్త్ క్లాస్ రెండవ బహుమతి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది వీరిని స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మరియు పిఇటి శంకర్ సార్,వనిత మేడం మరియు అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.కెపిఎస్ విద్యార్థులు అకాడెమిక్స్ తో పాటు ఆల్రౌండ్ యాక్టివిటీస్ లలో ఉత్తమ ప్రతిభ కనబరచడం మెడల్స్ గెలుపొందడం గర్వంగా ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

సూర్య ధర్మపురి:



జిల్లా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ లు గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాక మంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్, ఉపాధ్యక్షులు గౌడికర్ శ్రీనివాస్, కార్పూరి చంద్రశేఖర్, గోనెపెల్లి మహేష్, జాలిగామ రాజేశం, సర్గం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో ఇంటర్వ్యూ నిర్వహించిన త్రిసభ్య కమిటీ

సూర్య శంకరపట్నం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్నటువంటి వంట సహాయకురాలి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు గురువారం ఇంటర్వ్యూ నిర్వహించినట్లు త్రిసభ్య కమిటీ చైర్మన్ తాసిల్దార్ బత్తుల భాస్కర్ తెలిపారు సహాయకురా లి నియామమా కోసం నోటిఫికేషన్ జారీ చేయగా 39 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు ఈరోజు కేశవపట్నం రైతు వేదికలో ఇంటర్వ్యూకు 28 మంది హాజరైనారని వారిలో ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారిని సహాయకురాలుగా ఉద్యోగాన్ని నియమిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమములో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ,ఎంఈఓ మధుసూదనా చారి ,సూపరిండెంట్ రాఘవేందర్ రెడ్డి ,ఆర్ఐ టూ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన జాజుల పోరాటం

## - కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

## - కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్

**సూర్య, కరీంనగర్ టౌన్**



హైదరాబాద్ లో జాజుల శ్రీనివాస్ గౌడ్ ని కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ కుల గణన చేపట్టాలంటూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించింది. కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు.. 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయం తెలియజేశారు. తదుపరి తీర్పును 3 నెలలకు వాయిదా వేసింది. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ పిటిషన్ వేశారు. బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయవద్దని స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిని విచారించిన కోర్టు తీర్పును 3 నెలలకు వాయిదా వేసింది.

## ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండడం శుభపరిణామం

### - వేసవిలో సాగునీటికి త్రాగునీటికి కొదువ లేదు

### - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటి మట్టం వరకు నిండడం శుభపరిణామం అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మానేరు డ్యాం సందర్శించి నీళ్లల్లో పూలు వదిలి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, వరద కాలువ వల్లే మిడ్ మానేరుగాని లోయర్ మానేరుగాని నిండాయని గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి చుక్క నీళ్ళు రాకున్నా ప్రజలను తప్పు దోవ పట్టించారని అన్నారు. రాబోయే వేసవిలో త్రాగు నీరుకు సాగు నీరుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి పై మంత్రులకు మాకు పూర్తి అవగాహన ఉందని నిధుల విషయంలో మేయర్ సునీల్ రావు అవాకులు చవాకులు మాట్లాడుచున్నాడని గత అయిదు సంవత్సరాలుగా జరిగిన విధ్వంసం సంగతేందని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పోరండ్ల రమేష్, జీడి రమేష్, దన్న సింగ్, ఖంరొద్దిన్, షబానా మహమ్మద్, ఊరడి లత, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, రజిత రెడ్డి, మూల జైపాల్, మెరుగు స్వప్న, హస్తపురం తిరుమల, బషీర్, వెంకట్ రెడ్డి, అజ్మత్, జమాల్, ఇమామ్, మల్లిఖార్జున్, మాసుం ఖాన్, సాయి, భరత్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులకు స్వస్తి

### - డాక్టర్లు హిమ బిందు, సంధ్య

**సూర్య, జమ్మికుంట రూరల్**




పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులకు స్వస్తి చెప్పవచ్చని డాక్టర్లు హిమ బిందు, సంధ్య అన్నారు. వావిలాల పిహెచ్సి ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి, చింతలపల్లి గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు. చింతలపల్లి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆరోగ్య సమస్యలు ఉన్న 29 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. మరో ముగ్గురికి ఆర్టీటి కిట్స్ ద్వారా డెంగీ, మలేరియా వ్యాధి పరీక్షలు చేశారు. అదే విధంగా మడిపల్లి గ్రామ%శీ%లో డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 48 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరం ఉన్న 4 గురికి రక్త పూతల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఒకరికి ఆర్టీటి కిట్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేశారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియజేశారు. డ్రై డే కార్యక్రమం ద్వారా నీటి నిల్వలలో ఉన్న దోమల లార్వా లను నిర్మూలించి దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో డాక్టర్ హిమ బిందు, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ సదా నందం, ఏఎన్ఎం లు రజిత, వనజ, సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు ఇందిర, రమ, సునీత, కోమల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యలను పరిష్కరించాలని పిసిజి ఆర్ ఎఫ్ చైర్మన్ కు వినతి పత్రం అందించిన కార్పొరేటర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కిసాన్ నగర్ కరెంటు సమస్యలను పరిష్కరించాలని పి సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ టీఎస్ ఎన్పీడీసీఎల్ కి కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ వినతి పత్రం అందించినారు. కిసాన్ నగర్ మూడో డివిజన్లో కొంత భాగం బొమ్మకల్ ఫీడర్ పరిధిలో ఉంటుంది దీనివలన కొంత భాగం రూరల్ కరెంట్ ఉండడంతో పలు సమస్యలు వస్తున్నాయి ఈ సమస్యలు తీరాలని ఆ ఫీడర్ పరిధిని కూడా అర్బన్ లో కలపాలని 2015 వ సంవత్సరంలో ఎనిమిది లక్షల రూపాయల డీడీ ని మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఎస్ ఇ కరీంనగర్ కి కట్టడం జరిగిందని అప్పుడు తాత్కాలికంగా సుభాష్ నగర్ ఫీడర్ కు అనుసంధానించామని అధికారులు తెలిపారు. కానీ ఇంకా పర్యవేక్షణ మాత్రం బొమ్మకల్ ఏఈ లైన్మెన్లు మాత్రమే చూస్తున్నారని రూరల్ కరెంట్ వలన మాకు కొన్ని స్కీములు చేసుకోలేకపోతున్నామని వెంటనే అర్బన్ ఫీడర్ గా పూర్తిగా అనుసంధానించాలని కోరడం జరిగింది. అలాగే రెండు ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఓల్టేజ్ సరిపోక ఇబ్బందులు వస్తున్నాయని వెంటనే 100 కెవి ట్రాన్స్ఫారం బదులు 160 కెవి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని గతంలోనే ఎస్ ఇ కి, ఏఈకి దరఖాస్తు ఇచ్చామని అయినా కూడా అర్బన్ ఏరియా అని సుభాష్ నగర్ లో 160 కెవి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. కానీ మా వద్ద రూరల్ ఏరియా అని ఇంతవరకు 160 కెవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయలేదు వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగినది. ఇంకో 100 కేవి ట్రాన్స్ఫర్ కూడా ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి

### - తాహసిల్దార్ దూలం మంజుల

**సూర్య, సైదాపూర్**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రం లో గురువారం పోషణ మాసం కార్యక్రమం ప్రాజెక్టు సిడిపిఓ సుగుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ దూలం మంజుల హాజరై మాటా డుతూ పోషణ మాసం సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ గర్భిణీ తన ప్రసవ సమయం వరకు 12 నుండి 14 కేజీలు పెరగాలని ప్రభుత్వ దవాఖానా లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని కోరారు. ఒక గర్భవతి కచ్చితంగా నాలుగు హెల్త్ చెకప్స్ చేయించుకోవాలని, ప్రతినెల గర్భిణీలు బరువులు అంగన్వాడీ సెంటర్లో చూసుకోవాలని అన్నారు. నెలకు ఒక కేజీ నుండి రెండు కేజీల వరకు బరువు పెరగాలని, రక్త పరీక్షలు కిషోర్ బాలికలకు నిర్వహించి ఐరన్ లోపం ఉన్న పిల్లలకు ఐఎఫ్ఏ టాబ్లెట్స్, సమతుల ఆహారం తీసుకోవాలని తెలిపారు. చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, పాలు కోడి ఎవరు గుడ్డు కచ్చితంగా తీసుకుంటే ఐరన్ లోపం నివారించగలమని అన్నారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, ఆరునెలల నిండిన పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యా సాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, సూపర్వైజర్లు రాజశ్రీ, స్వరూప అంగన్వాడీ టీచర్స్ గర్భవతులు పాల్గొన్నారు.



## కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో ఇంటర్వ్యూ నిర్వహించిన త్రిసభ్య కమిటీ

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్నటువంటి వంట సహాయకురాలి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు గురువారం ఇంటర్వ్యూ నిర్వహించినట్లు త్రిసభ్య కమిటీ చైర్మన్ తాసిల్దార్ బత్తుల భాస్కర్ తెలిపారు సహాయకురా లి నియామమా కోసం నోటిఫికేషన్ జారీ చేయగా 39 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు ఈరోజు కేశవపట్నం రైతు వేదికలో ఇంటర్వ్యూకు 28 మంది హాజరైనారని వారిలో ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారిని సహాయకురాలుగా ఉద్యోగాన్ని నియమిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమములో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ,ఎంఈఓ మధుసూదనా చారి ,సూపరింటెండెంట్ రాఘవేందర్ రెడ్డి ,ఆర్ఐ టూ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మహిళలను అవమానించారని, మహిళా శక్తిని అవమానిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఓటు భిక్షమేస్తేనే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడు అన్న విషయం ఆయన గుర్తుపెట్టుకోవాలని అన్నారు. హుజురాబాద్ కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వస్తే చీర, గాజులు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ మహిళలం సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. ఒక ఎమ్మెల్యే స్థాయిలో కౌశిక్ రెడ్డి ఉండి మహిళల్ని చులకన భావంతో చూస్తూ కించపరుస్తున్నాడని, భారతీయ సంస్కృతికి చీర, గాజులు ప్రతీక అని, అలాంటి వాటిని చులకన భావంతో చూస్తే ఊరుకోమని వారన్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి చీర, గాజులు వాయినంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు యేముల పుష్పలత, ఆలేటి సుశీల, లావణ్య, పూదరి రేణుక, పుల్ల రాధ, బుర్ర రేణుక, మల్లీశ్వరి, సునీత, స్వరూప, తిరుమల, కరీమా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో మండల బిజెపి శాఖ అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు ప్రారంభించబడింది. దీనికి సభ్యత్వ ప్రముఖులు పుప్పాల రఘు, మడుగూరు సమ్మిరెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యా సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, సదానందం, గోవిందా రెడ్డి, తిరుపతి రెడ్డి, ముత్యాల రవీందర్, శ్యామ్ సన్, గూడేపు సమ్మయ్య, కుమార స్వామి, వీర స్వామి, తిరుమల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సూర్య, వీణవంక**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంపై హైదరాబాద్ ఎమ్మెల్యే గాంధీ దాడి చేయడం సిగ్గుచేటని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్వి హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాపర్తి అఖిల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమానుష పదజాలంతో ఎమ్మెల్యే తిడుతూ తన అనుచరులతో ఇంటిని ధ్వంసం చేయడం నీచమైన చర్య అని, ఇలాంటి చర్యలను తెలంగాణ సమాజం హర్షించదని, ఈ దాడులన్నీ కూడా సీఎం రేవంత్ రెడ్డి, సీఎంవో డైరెక్షన్ లోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనికి తప్పకుండా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ధీటుగా ఎదుర్కొంటుందని తెలిపారు.

## జే.ఎన్.టీ.యూ లో గణేష్ నిమజ్జనం వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని మంథని జే.ఎన్.టీ.యూ లో గురువారం గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. ముందస్తుగా నిమజ్జన వేడుకలలో విద్యార్థి, విద్యార్థులు నృత్యాలు చేశారు. తదనంతరం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

# పాము కరిచిన విద్యార్థిని పరామర్శించిన బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల వసతి గృహాలను ప్రభుత్వం కావాలనే చిన్నచూపు చూస్తుందని పట్టించుకోవడంలేదని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ నగర అధ్యక్షుడు బొంకూరు మోహన్ లు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో పాము కరిచిన విద్యార్థిని బత్తుల మాన్విత్ ను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి విద్యార్థి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ నగర అధ్యక్షుడు బొంకురి మోహన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచినప్పటికీ రాష్ట్రంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ గురుకుల వసతి గృహాలను పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం విద్యార్థుల వసతిగృహాలను తనిఖీ చేసింది



కూడా లేదు. రాష్ట్రంలో ఎస్సీ గురుకుల వసతి గృహాలలో జరుగుతున్నటువంటి పరిణామాల దృశ్య విద్యార్థులు గురుకుల వసతి గృహాలను ఖాళీ చేసి ఇంటి బాట పడుతున్నారు అయినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించడం లేదు విద్యార్థులకు కనీసం ధైర్యం చెప్పడానికి ఎస్సీ గురుకులాలకు సంబంధించిన అధికారులు ఎవరూ కూడా అటువైపు చూడడం లేదు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు ధైర్యం చెప్పడం లేదు ప్రభుత్వం ఒక రకంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను విద్యకు దూరం చేయడంలో కుట్ర చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ గురుకుల వసతి గృహాలను ప్రభుత్వ అధికారులతో సందర్శించి అక్కడ ఉన్న సమస్యలపై సమీక్షలు చేసి సమస్యలను పరిష్కరించి వసతి గృహ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేయడం జరుగుతుంది .రాష్ట్రంలోని మంత్రులు ఎస్సీ గురుకుల వసతి గృహాలను సందర్శించాలని భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థుల తో మాట్లాడి ధైర్యం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో జిల్లా కేంద్రాల్లోని మంత్రుల కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సురేందర్ , విష్ణు , రాజు , రమేష్ , కార్తీక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్**

**66 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి మరియు సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి అని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కేవలం వారి రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే వారు అధికారులు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పైన కపట ప్రేమ నటిస్తూ విద్యార్థులను చదువులకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందని దానికి నిదర్శనం



ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడమేనని ఆయన అన్నారు. దాదాపు సుమారు గత ప్రభుత్వం ఇదే పద్ధతిలో విడుదల చేయకుండా విద్యార్థులను విస్మరిస్తూ చేయడం ద్వారా విద్యార్థుల్లో ఒక మొత్తం బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపారు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మాదిరి చేస్తే విద్యార్థులు సహించబోరని తిరుగుబాటు తనం ఉద్భుతం అవుతుందని హెచ్చరించారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగాఉందని వారిని పట్టించుకునే అధికారులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈనెల 25న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పరపురోహిత్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ మరియు సందేశ్, సుధీర్, అక్షయ్ సాత్విక్, హరీష్ ,కరణ్ సింగ్ ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు చేసే

# ఫోన్ కాల్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ సమాచారం అందించండి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి: 01**

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పోలీసులమని అగంతుకులు ఏదో ఒక నెంబర్ నుంచి ఫోన్ చేయడం, మీరు లేక మీ కుటుంబ సభ్యులు ఏదో కేసులో ఇరుక్కున్నారని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం, లేక సైబర్ నేరాలకు పాల్పడేందుకు వ్యక్తిగత వివరాలు అడగడం, లేదంటే నెంబర్ బ్లాక్ అవుతుందని దబాయించడం వంటి కేసులు పెరిగిపోయాయిని ఎస్పీ తెలిపారు. ఈలాంటి ఫోన్ కాల్స్ కు, గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాటలు, ఫోన్ లకు వచ్చే మెసేజ్ లకు, లింక్ లకు స్పందించవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకోరకంగా మోసాలకు పాల్పడుతున్నారని, ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించవద్దన్నారు. వారికి ఎలాంటి వ్యక్తిగత



వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. తక్కువ డబ్బు పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని ఆన్లైన్ చైన్ సిస్టం బిజినెస్ అంటూ మాట్లాడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని డబ్బులు పెట్టుబడి పెట్టి మోసపోయి బాధ పడవద్దు అని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## గణనాథులను దర్శించుకున్న లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

మండలంలోని పలు వినాయక మండపాల్లో కొలువు దీరిన గణనాథులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజగౌడ్, జాజాల రమేష్, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# సభ్యత్వ నమోదు ను వేగవంతం చేయండి

**- జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల కేంద్రం లో ప్రారంభించిన బీజేపీ సభ్యత్వ నమోదును అన్ని గ్రామాల్లో వేగవంతం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి సూచించారు. సభ్యత్వ నమోదు మండల స్థాయి కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిగా ముఖ్య అతిథిగా హాజరైన సమ్మిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి ఎంతో మంది బీజేపీ ని ఆదరించారని వారందరికీ సభ్యత్వం ఇచ్చేలా ప్రయత్నం చేయాలని కోరారు. గ్రామానికి ఇద్దరి చొప్పున నియామకమైన ఇంచార్జి లు బూత్ ల వారిగా సభ్యత్వం పై దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి బూత్ స్థాయి కార్యకర్తలందరూ సభ్యత్వం చేసుకోవాలని సూచించారు. 8800002024 ఫోన్ నంబర్ ద్వారా గానీ, నమో ఆప్ ద్వారా గానీ, స్కానర్ ద్వారా గానీ సభ్యత్వం తీసుకోవచ్చని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,సభ్యత్వ నమోదు ఇంచార్జి లు కిన్నెర అనిల్, గడ్డం అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,చింతం వరలక్ష్మి, వేల్పుల రవీందర్ యాదవ్,వేల్పుల ఓదయ్య, కంది రాజేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇల్ల స్థలాలు ఇప్పించాలని తాహసిల్దార్ బత్తుల భాస్కర్ వినతి పత్రం.

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశ ారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి మాట్లాడుతూ,ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలను త్వరగా అమలుచేయాలని కోరుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ఉద్యమకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఉద్యమకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల పోరం చైర్మన్ కనకం కుమారస్వామి, శంకరపట్నం మండలాధ్యక్షులు దేవునూరి అంకుష్, ఉద్యమ కారులు ఓడ్నాల శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, గోపి మల్లేశం, అంతం కృష్ణారెడ్డి, చెరుకు వెంకటేశం, అల్వాల గోపి, మల్లేశం, ఓదెల సాగర్, తాటిపల్లి శంకర్, కనకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పట్టణం లో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**- పరిశీలన చేసిన స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలోని రాబోయే వినాయక నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా కొత్తపెల్లి చెరువులో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడానికి లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , లక్ష్మి కిరణ్ , ఆర్డీవో మహేశ్వర్, ఎమ్మార్వో రాజేష్ , కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు దగ్గరుండి నిమజ్జన కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్ ,ట్రాన్స్కో ఎస్సీ గంగాధర్ , ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం ,ఆర్ అండ్ బి అధికారులు కార్పొరేషన్ అధికారులు డీఈలు, ఎస్సీలు ,%గాజు% లు,రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మరియు కార్పొరేషన్ సిబ్బంది అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి కలెక్టర్ వెంట ఉన్నారు. చెరువులో ఉన్న తుంగను తీపించడం మరియు చుట్టూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బారికేడ్లను నిర్మించడానికి మరియు భూమిని చదును చేసి డస్ట్ చల్లించడం మరియు లైటింగ్,ఏర్పాట్లు అన్ని చక్కగా చేయాలని,పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్, పట్టణ కమిషన్ అధికారులు పాల్గొన్నారు.

